మనసులో మాట
KANCHARLA
నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం..
సంచలన తెలుగు దిన పత్రిక

ఉత్తరాంధ్ర

| | | |
|---|---|---|
| విశాఖపట్నం | విజయనగరం | అనకాపల్లి |
| శ్రీకాకుళం | అల్లూరి జిల్లా (పాడేరు) | పార్వతీపురం |

బుధవారం 3 జూన్ 2026 పేజీలు 16

## గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు సాధించిన దివ్యాంగుడు బోని గిడియన్

**విశాఖసిటీ..జూన్2(మనసులో మాట):**



విశాఖ అరిలోవ ప్రాంతానికి చెందిన అంధుడు బోని గిడియన్ గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు సాధించి నగరానికి గర్వకారణంగా నిలిచారు. హల్లెల్ మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకులు, డైరెక్టర్ గిడియన్, 3డి పియానో కీబోర్డ్ ఆధారంగా ఆన్‌లైన్ మ్యూజిక్ స్కూల్‌ను 2025లో ప్రారంభించారు.2026 ఫిబ్రవరిలో హైదరాబాద్‌లోని జ్యురిస్టన్ క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో 22 దేశాలకు చెందిన సుమారు 2000 మంది కళాకారులు కీబోర్డ్ వాయించారు. ఈ కార్యక్రమాన్ని గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు ప్రతినిధులు ప్రత్యక్షంగా పరిశీలించారు. ..మిగతా 5లో



## కీబోర్డ్ స్వరాలతో గిన్నిస్ ఘనత

**రాంబిల్లి జూన్ 2 మనసులో మాట :**

సంగీత సాధనతో ప్రపంచ వేదికపై మరోసారి తన ప్రతిభను చాటుకున్న అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం నారాయణపురానికి చెందిన నగిరెడ్డి ప్రభాకర్ (మోజెస్) రెండోసారి గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించి అరుదైన ఘనతను అందుకున్నారు.

..మిగతా 5లో



## కరవు నేలలో పచ్చని విప్లవం

- **జిల్లా కలెక్టర్ చొరవతో కోటసీతారాంపురం రైతులు సాధించిన విజయం**

**పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి :**

ఒకప్పుడు తాగునీటికి సైతం అల్లాడిన ఆ ఊరు నేడు పచ్చని పంటలతో, సిరులతో కళకళలాడుతోంది. ఎండమావుల నేలగా మారిన ఆ గ్రామం జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి చూపిన చొరవతో ఇప్పుడు జిల్లాలోనే ఒక ఆదర్శవంతమైన గా నిలిచింది. అదే పార్వతీపురం మన్యం జిల్లా సీతానగరం మండలంలోని కోటసీతారాంపురం గ్రామం ఒకప్పుడు కరవు కోరల నుంచి నేడు ఆ గ్రామ రైతులు సాధించిన ..మిగతా 5లో



# గుల్లలపాలెం ఆసుపత్రికి సుస్థి

- వైద్యులు ఉండరు
- మందులు ఉండవు
- సిబ్బందికి జీతాలు లేవు

- పేదవాడికి వైద్యం కరువు
- ప్రజా పతినిధులు పట్టించుకోరు
- హామీలన్నీ..... బుట్ట దాఖలు
- దీనస్థితిలో ప్రాథమిక ఆసుపత్రి
- ప్రైవేట్ పరం చేస్తే ఇలాగే ఉంటుంది
- పశ్చిమ లో ఉన్న ఏడు వార్డులకు ఇదే పెద్ద ఆసుపత్రి

**మల్కాపురం ప్రతినిధి: జూన్ (మనసులో మాట):**

పేద ప్రజలకు ఆరోగ్యం బాగోకపోతే ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయిస్తారు. మరి ఆసుపత్రికి బాగోపోతే పరిస్థితి ఏంటి..? అనే పరిస్థితుల్లో పశ్చిమ నియోజకవర్గం లో 60 వ వార్డులో గల గుల్లల పాలెం, రిఫరల్ ఆసుపత్రి పరిస్థితి ఏర్పడింది. ఇక్కడ ఉన్న ఏడు వార్డులకు చెందిన పేద ప్రజలకు వైద్య సేవలు అందించవలసిన ఆసుపత్రికి సుస్థి చేయడంతో ప్రజలు వైద్యపరంగా ..మిగతా 7లో

## చిన్నారుల్లో వైకల్యాల ముందస్తు గుర్తింపునకు ఏఐ స్క్రీనింగ్ శిక్షణ ప్రారంభం





- **జిల్లా కలెక్టర్ నిషాంతి.టి**

**పాడేరు రూరల్, జూన్ 2 మనసులో మాట:**

0 నుండి 6 సంవత్సరాల లోపు చిన్నారుల్లో ఆరోగ్య సమస్యలు, అభివృద్ధి లోపాలు మరియు వైకల్యాలను ముందస్తుగా గుర్తించేందుకు ఉద్దేశించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎనేబుల్డ్ స్క్రీనింగ్ జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిషాంతి.టి ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించిన కలెక్టర్, ఆధునిక సాంకేతికతను వినియోగించి చిన్నారుల్లో లోపాలను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా సకాలంలో వైద్య సేవలు అందించి వైకల్యాల బారిన ..మిగతా 2లో

# మంగళగిరిలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ వర్క్‌షాప్‌లో ప్రగడ పాల్గొన్నారు



**అచ్యుతాపురం జూన్ 2 మనసులో మాట.**

మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ వర్క్ షాప్ కార్యక్రమంపై జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు ,రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ,చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు , ఏ ఐ ఎఫ్ యు డి సి చైర్మన్ మరియు మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ,యలమంచిలి నియోజకవర్గ పరిశీలకులు ఎమ్మెల్సీ పేరబత్తుల రాజశేఖర్,గవర కార్పోరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర ,రాష్ట్ర కార్యదర్శి మరియు అనకాపల్లి నియోజకవర్గ పరిశీలకులు అనంత లక్ష్మి పాల్గొని నియోజవర్గాలలో ఈనెల 14వ తేదీ నుండి వచ్చేనెల 15 తేదీ వరకు ఈ కార్యక్రమం జరగనుందని తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులలో అవగాహన కలిగించాలి

- 5 న అన్ని పాఠశాలల్లో విస్తృతంగా మొక్కలు నాటాలి
- జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్





**అనకాపల్లి ప్రతినిధి , జూన్ 2 (మనసులో మాట ):**

భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, పచ్చని వాతావరణాన్ని అందించాలంటే చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 5 న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విస్తృత స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

46 పాఠశాలల్లో గుంతలు తవ్వి మొక్కలు నాటాలని అందులో 43 పాఠశాలలు రూరల్ మండలాల్లోనూ మూడు పాఠశాలలు అర్బన్ మండలంలోనూ ఉన్నాయన్నారు. ఎన్ ఆర్ వి జి ఎస్ సహాయముతో మొత్తం గుంతలు తవ్వాలని 46 స్కూల్ ప్రిన్సిపల్ మరియు పిల్లలు పాల్గొని మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, కేజీబీవీ రెసిడెన్షియల్ స్కూల్ తో కలిపి 46 రకాల స్కూల్లో ఈ కార్యక్రమం ప్రారంభించాలని, ఎన్ జి హెచ్ ఎస్ ప్రోగ్రాం లో ఒక్కొక్క ఎన్జీవో హృదయపూర్వకముగా పనిచేయాలని పేర్కొన్నారు. అన్ని స్కూల్లోనూ, మరియు హాస్టల్లోనూ మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ నిర్మలాదేవి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ కె శ్రీదేవి, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ బి. రామనాథం మరియు బీసీ వెల్ఫేర్ స్కూల్స్ సోషల్ వెల్ఫేర్ స్కూల్స్ కేజీబీవీ స్కూల్ ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

# గుల్లలపాలెం ఆసుపత్రికి సుస్తి





(మొదటి పేజీ తరువాయి)

అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఒకప్పుడు ఈ ఆసుపత్రి జీవీఎంసీ అధీనంలో ఉండేది. ఆ సమయంలో వైద్యులతో పాటు మందులు, వైద్య పరీక్షలు, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రజలకు ఎంతో మేలు చేకూరేది. కానీ రాను రాను పాలకుల అసమర్థతకు నిదర్శనంగా ఈ ఆసుపత్రిని ప్రైవేట్ పరం కావడంతో, ఈ ఆసుపత్రిలో వైద్యం అటకెక్కింది. ప్రస్తుతం ఈ ఆసుపత్రి" బెహరా ఆసుపత్రి"ఆధ్వర్యంలో నడుస్తుంది. పై సంస్థ నిర్లక్ష్యానికి పేదలకు అందవలసిన వైద్యం నీరుగారిపోయింది.

**వైద్యులు , మందులు కరువు.....**

ఈ ఆసుపత్రిలో వైద్యులతో పాటు సంవత్సరాల తరబడి మందులు కొరత కూడా పుష్కలంగా ఉండడంతో పేద ప్రజలకు అందవలసిన వైద్యం అందని ద్రాక్షాల విలవిలలాడుతుంది.

**సిబ్బందికి జీతాలు లేవు......**

పట్టించుకునే నాధుడే లేడు....

ఈ ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బందికి గత ఆరు నెలల బట్టి జీతాలు చెల్లించకపోవడంతో వారి ఆర్థిక పరిస్థితి రోజురోజుకు మరింత దీన పరిస్థితుల్లోకి వెళ్లడం గమనించవచ్చు, కొన్ని ఏళ్ల తరబడి ఇదే పరిస్థితి ఏర్పడుతుందని ఆరు నెలలకు ఒకసారి జీతం చెల్లించడంతో మా పరిస్థితి ఏంటి అని ఇక్కడ సిబ్బంది వాపోతున్నారు. ఆర్థిక పరిస్థితులతో సతమతమవుతూ పిల్లల్ని చదివించుకోలేని స్థితిలో ఉన్నామని సిబ్బంది తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజాప్రతినిధులు పట్టించుకోరు. .....**

కొన్ని పదుల సంవత్సరాల క్రితం నుంచి ఈ ఆసుపత్రిలో ఇదే పరిస్థితి నెలకొంటుంది. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఈ ఆసుపత్రి చరిత్ర మాత్రం దీనస్థితిలోనే ఉండటం గమనించదగ్గ విషయం. ప్రస్తుత పాలకులు పేదలకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని, ఈ ఆసుపత్రిలో అన్ని వైద్య సౌకర్యాలు కల్పిస్తామని ప్రజా ప్రతినిధులు చెప్పడం హామీలు ఇవ్వడమే తప్ప అవి ఆచరణలో పెట్టకపోవడం పై స్థానిక ప్రజలు ప్రజాప్రతినిధులపై నిస్సహాహిత వ్యక్తం చేస్తున్నారు.

# చిన్నారుల్లో వైకల్యాల ముందస్తు గుర్తింపునకు

## ఏఐ స్క్రీనింగ్ శిక్షణ ప్రారంభం




(మొదటి పేజీ తరువాయి)

పడకుండా కాపాడవచ్చని తెలిపారు. మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ సిబ్బంది ఈ శిక్షణను పూర్తిగా సద్వినియోగం చేసుకుని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదు చేసి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న “నవచేతన” కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లల ఆరోగ్యం, పోషకాహారం, అభ్యాస సామర్థ్యాలు మరియు సమగ్ర అభివృద్ధికి అవసరమైన సేవలు అందుతాయని వివరించారు.

జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ సాధికారత అధికారిణి సి.హెచ్. ఝాన్సీ మాట్లాడుతూ, సూపర్‌వైజర్లు, సీడీపీఓలు మరియు వైద్య సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో అంగన్‌వాడీ కార్యకర్తలకు ఈ నెల 5, 6, 8, 9 తేదీలలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి. ప్రతాప్, సైక్యాట్రిస్ట్ డాక్టర్ టి.ఎస్.ఎన్. రాజు, పీడియాట్రీషియన్లు డాక్టర్ శివకుమార్, డాక్టర్ చంద్రమోహన్, సీడీపీఓలు, వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

మనసులో మాట

# తెలంగాణ నవ నిర్మాణ సభకు అనుమతి నిరాకరణ అర్ధరహితం : గురాన అయ్యలు

**విజయనగరం, జూన్ 2 (మనసులో మాట) :**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జనసేన పార్టీ ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన 'తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ జనసేన సాధక్ సమ్మేళనం' ఇండోర్ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వం అనుమతి నిరాకరించడంపై జనసేన పార్టీ నాయకుడు గురాన అయ్యలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయం పూర్తిగా అర్ధరహితమని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం నాడు, రాష్ట్రానికి చెందిన సుమారు 2000 మంది క్రియాశీలక కార్యకర్తలతో (సాధకులతో) పార్టీ భవిష్యత్ కార్యాచరణ, రాష్ట్ర అభివృద్ధిలో జనసేన పోషించాల్సిన పాత్రపై దిశానిర్దేశం చేసుకునేందుకు ఈ అంతర్గత సమావేశాన్ని ఏర్పాటు చేయడమైందన్నారు. గచ్చిబౌలిలోని 'సంధ్య కన్వెన్షన్ హాల్'



లో నిత్యం ఎన్నో సాంస్కృతిక, రాజకీయ, కార్పొరేట్ కంపెనీల సమావేశాలు నిరంతరాయంగా జరుగుతూనే ఉంటాయని, అప్పుడు ఎప్పుడూ రాని 'పార్కింగ్ సమస్య'ను కేవలం జనసేన పార్టీ కార్యక్రమానికి అడ్డంకిగా చూపడం సహేతుకం కాదని గురాన అయ్యలు ఆరోపించారు. ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ వ్యాఖ్యలను ఆయనే స్వయంగా ఉపసంహరించుకున్నారని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున కూడా ఎలాంటి చర్యలు ఉండవని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇప్పటికే ప్రజాముఖంగా స్పష్టం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ఎలాంటి వివాదాలు లేకపోయినా, కావాలనే ఆంక్షలు విధించడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు, పార్టీ బలోపేతం కోసం శాంతియుతంగా ఇండోర్ సమావేశం నిర్వహించుకునే హక్కును కాలరాయడం సరికాదని, ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం తమ నిర్ణయాన్ని పునరాలోచించాలని గురాన అయ్యలు డిమాండ్ చేశారు.

# చిన్నారులకు సమగ్రాభివృద్ధిపై శిక్షణ






**విజయనగరం టౌన్, జూన్ 2 (మనసులో మాట) :**

చిన్నారుల సమగ్రాభివృద్ధి, ఆరోగ్య స్థితిని మరింత సమర్ధవంతంగా అంచనా వేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ఆధారిత స్క్రీనింగ్ కార్యక్రమంపై మంగళవారం స్థానిక మహిళా ప్రాంగణంలో మెడికల్ ఆఫీసర్లు, సిడిపీఓలు, సూపర్‌వైజర్లకు ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐ.సి.డి.ఎస్ ఆధ్వర్యం లో నిర్వహించిన ఈ శిక్షణలో 0 నుండి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లల్లో ఎదుగుదల లోపాలు, పోషకాహార స్థితి, అభివృద్ధి మైలురాళ్లు, ఇతర ఆరోగ్య సంబంధిత సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమనీ ఐ.సి.డి.ఎస్. పీడీ బాలామణి తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా "నవచేతన" అనే ప్రత్యేక ఏఐ యాప్ సహాయంతో పిల్లల ఆరోగ్య పరిస్థితిని విశ్లేషిస్తారని తెలిపారు. ఇందులో ముఖ్యంగా 3 పద్ధతుల ద్వారా పిల్లల సమగ్ర అభివృద్ధిని అంచనా వేయాలని అన్నారు. యాప్ ద్వారా చిన్నారుల శారీరక, మానసిక స్థితిని నేరుగా పరిశీలించడం, తల్లిదండ్రులు లేదా సంరక్షకులను అడిగే ప్రశ్నల ద్వారా సమాచారాన్ని సేకరించడం చేయాలన్నారు.

ఈ సమావేశంలో టి.ఓ.టి శిక్షణ పొందిన డా. బాలసుబ్రహ్మణ్యం, సి.డి.పీ.ఓలు, పీ.డి శిక్షణ అందించారు.

# గ్రామాల్లో పరిశుభ్రత కోసమే స్వచ్ఛరథం పధకం..

**కురుపాం జూన్ 2 (మనసులో మాట)**

గరుగుబిల్లి మండలం రావివలస గ్రామంలో మాజీ ఎం.పి.పి కోట గౌరీ ,మంగళవారం స్వచ్ఛ రథం కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పరిశుభ్రత ఉండాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం ఈ పథకం ప్రవేశ పెట్టిందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీడీవో మాట్లాడుతూ ఇండ్ల లో ఉన్న చెత్తను గ్రామ వీధుల్లో కాల్వల్లో ఇక వేయవద్దని, ఈ స్వచ్ఛ



రథం వద్ద చెత్త ఇచ్చి ఉపయోగ వస్తువులు తీసుకోవాలన్నారు.పాడైన ప్లాస్టిక్ బాటిల్, ప్లాస్టిక్ వస్తువులు, ఇనప సామాన్లు, పాత బట్టలు ను ఇచ్చి ఉల్లిపాయలు, సబ్బులు ఇంటికి అవసరమైన వస్తువులను స్వచ్ఛ రథం నుంచి తీసుకోవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఈవో.పి ఆర్ .డి , స్పెషల్ ఆఫీసర్ జోష్ణ , సెక్రటరీ శశి , సచివాల సిబ్బంది, గ్రామ ప్రజలు మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు చొక్కాపు దోమోదర్ రావు నాయుడు, నీటి సంఘం అధ్యక్షులు గంట సీతమ్మ నాయుడు, సీనియర్ నాయకులు గుంట రెడ్డి సత్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ గొర్లి కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా కేంద్రం నుండి తొలగించిన సిమెంట్ బస్తాలు



- వెంటనే స్పందించిన గొలుగొండ ఏవో
- రైతు భరోసా కేంద్రంలో ఉన్న సిమెంట్ బస్తాలు ట్రాక్టర్ లో తరలిస్తున్న దృశ్యం

**గొలుగొండ,జూన్2,(మనసులో మాట):**

గొలుగొండ మండలం నాగాపురం రైతు భరోసా కేంద్రంలో సిమెంట్ బస్తాల నిల్వల అంశం వెలుగులోకి వచ్చిన వెంటనే స్పందించి చర్యలు చేపట్టారు.

వ్యవసాయ అధికారి (ఏవో) సుధారాణి స్పందించి కేంద్రంలో నిల్వ ఉంచిన సిమెంట్ బస్తాలు వెంటనే బయటకు తరలించాలని చెప్పడంతో సిమెంట్ బస్తాలను ట్రాక్టర్ లో బయటకు తరలించారు. రైతుల ప్రయోజనాలకు సంబంధించిన అంశాన్ని అధికారులు సత్వరంగా గుర్తించి స్పందించడం అభినందనీయమని రైతులు పేర్కొన్నారు. రైతు భరోసా కేంద్రాలు రైతులకు సేవలు అందించే కేంద్రాలుగా కొనసాగేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలు రైతుల్లో విశ్వాసాన్ని పెంచుతాయని అన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ఇదే విధంగా చొరవ చూపాలని, రైతుల అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలని రైతులు ఆకాంక్షించారు. రైతు భరోసా కేంద్రాలు తమ అసలు లక్ష్యానికి అనుగుణంగా పనిచేసేలా చర్యలు తీసుకోవడం పట్ల గ్రామ రైతులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

# ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం..



- మెరక గ్రామాలకు తాగునీటి ఇబ్బందులు

**నక్కపల్లి, జూన్ 2 (మనసులో మాట) :**

రెండు శాఖల మధ్య అధికారుల సమన్వయ లోపంతో మండలంలోని మెరక గ్రామాల ప్రజలు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండల జనసేన పార్టీ అధ్యక్షులు వెలగా సుధాకరరావు ఆరోపించారు. విద్యుత్తు, గ్రామీణ నీటి పారుదల శాఖ అధికారులు సమన్వయం చేసుకుని తక్షణమే తాగునీటి సరఫరా పునరుద్ధరించాలని మంగళవారం గ్రామీణ నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ శివప్రసాద్ ను జనసేన పార్టీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా మండల జనసేన పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ ఇటీవల సంభవించిన ఈదురుగాలుల బీభత్సంతో గుడ్లుపాడు తో పాటు చుట్టు పక్క గ్రామాల్లో కూడా తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఏఈ దృష్టికి తీసుకువచ్చారు. అకస్మాత్తుగా సంభవించిన ఈదురుగాలులు, వర్షంతో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో మంచినీటి సరఫరా కూడా నిలిచిపోయిందన్నారు. అప్పటినుండి గుల్లిపాడు పరిసర గ్రామ ప్రజలు తాగునీటి కోసం తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఎదురుగాళ్ల భీభత్సం సృష్టించి పది రోజులు గడుస్తున్నాయన్నారు .

# 8 న మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా సిఐటియు పిలుపు



**బొబ్బిలి, జూన్ 2,(మనసులో మాట)**

మధ్యాహ్నం భోజనం కార్మికులుకు అన్యాయం చేయొద్దని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.శంకరరావు అన్నారు. ఈరోజు మధ్యాహ్నం భోజన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సెంట్రల్ కిచెన్ పెట్టి రాష్ట్రంలో 80 వేల మంది మధ్యాహ్నం భోజనం కార్మికులు ఉపాధిని దెబ్బ కొట్టొద్దు అని అన్నారు, మధ్యాహ్నం భోజనం కార్మికులు అనేక సమస్యలతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఒకపక్క నిత్యవసర వస్తు ధరలు విప రీతంగా పెరుగుతున్న మెనూ ఛార్జీలు పెంచడం లేదు ప్రమాదాలు జరిగితే ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, 3000 జీతంతో బతకలేకపోతున్నాం, 10000 కి పెంచండి అని యూనిఫా రాలు ఇవ్వాలని గ్యాస్ ప్రభుత్వం సప్లై చేయాలని డిమాండ్లతో జూన్ 8 విజయ నగరం కలెక్టర్ ఆఫీస్ వద్ద ఉదయం 10 గంటలకు జరిగే ధర్నాలో మధ్యాహ్నం భోజన కార్మికులందరూ పాల్గొంటార ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల మధ్యాహ్నం భోజన కార్మికుల యూనియన్ నాయకులు కేతిరెడ్డి హేమ, రామలక్ష్మి, వరలక్ష్మి, లంక లక్ష్మి మధ్యా హ్నం భోజన కార్మికులు పాల్గొన్నారు

# పిల్లలకు మట్టి బొమ్మలు తయారీ పై పోటీ





**పాలకొండ, మే2,మనసులో మాట:స్థానిక**

శాఖా గ్రంధాలయం లో వేసవి శిక్షణ శిబిరంలో 36 వ రోజు పిల్లలకు మట్టి బొమ్మల తయారు చేయడం లోపోటీ పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్కువ మంది పిల్లలు పోటీలో పాల్గొ న్నారు.పోటీలో విజేతలకు వేసవి శిబిరం చివరి రోజు ఈ నెల 6 వ తేదీ శనివారం పెద్దలతో బహుమతి ప్రధానం కార్య క్రమం జరుగుతుంది .. రేపటి రోజున స్వచ్ఛ భారత్ పైన చిత్ర లేఖనం పోటీ వుంటుంది.ఈ కార్యక్రమం పర్యవేక్షణ నూకాల నగేష్ కుమార్ మాస్టర్,స్థానిక గ్రంధాల అధికారి గణేష్ బాబు పాల్గొ న్నారు.

## స్వచ్ఛభారత్ మిషన్ పై జూన్ 3 నుంచి మండల స్థాయి శిక్షణ

### : ఎంపీడీవో ఆర్ వి రమణమూర్తి



**గంట్యాడ, జూన్ 2 (మనసులో మాట):**

స్వచ్ఛభారత్ మిషన్ ను సమర్ధవంతంగా అమలు చేసే కార్యక్రమంలో భాగంగా గంట్యాడ మండల పరిధిలో ఉన్న పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు స్వయం సహాయక సంఘాల సభ్యులకు జూన్ మూడో తేదీ నుంచి మండల స్థాయి శిక్షణ కార్యక్రమాలు గంట్యాడ లో జరుగుతాయని, మంగళ వారం గంట్యాడలో ఎంపీడీవో ఆర్ వి రమణమూర్తి తెలిపారు. గంట్యాడలోని తన కార్యాలయంలో మాట్లాడుతూ, జూన్ మూడో తేదీ నుంచి 24వ తేదీ వరకు శిక్షణ కార్యక్రమాలు జరుగుతా యని చెప్పారు.

# ప్రజలను వంచించి, వెన్నుపోటు పొడిచారు

## : చిన్న శ్రీను





**విజయనగరం, (మనసులో మాట) జిల్లా ప్ర- తినిధి, జూన్ 2:**

తెలుగు దేశం పార్టీ ఎన్నికల్లోనూ, అధికా రంలోకి వచ్చిన తరువాత ఈ రెండేళ్లలోనూ ప్రజలను వంచించి, వెన్నుపోటు పొడిచిం దని వైసీపీ విజయనగరం జిల్లా అధ్యక్షుడు, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఆరోపించారు. స్థానిక వైసీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం చిన్న శ్రీను మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 'చంద్రబాబు వెన్నుపో టుకు రెండేళ్లు' పేరుతో పోస్టర్, బుక్లెట్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జూన్ 4, 2024న ఎన్నికలు ఫలితాలు వెలువడ్డాయని, 2026 జూన్ 4 తో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి కావొ స్తోందని తెలిపారు. జూన్ 12కు చంద్ర బాబు నాయుడు సీఎంగా పదవీ ప్రమాణ స్వీకారం చేసి రెండేళ్ళు పూర్తవుతుందని చెప్పారు. ఈ రెండేళ్లలో ప్రజల కష్టన ష్టాల దృష్టిలో ఉంచుకుని వైఎస్సార్ సీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్మో హన్ రెడ్డి ఆదేశాలు మేరకు వెన్నుపోటు అని ఎందుకు అంటున్నామంటే ఎన్నికల్లో సూపర్ సిక్స్ హామీలు టీడీపీ ఇచ్చిందని, కూటమి అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా రెండేళ్లు ప్రజలను వంచించారని విమర్శించారు. చంద్రబా బు వెన్నుపోటు పాలనను ప్రజలకు తెలి యచేసే ఉద్దేశంతో జూన్ 4 నుంచి 12 వరకు మూడు రకాలైన కార్యక్రమాలను రూపొందించినట్లు తెలిపారు.

# మలేరియా రహిత సమాజం అందరి లక్ష్యం కావాలి

## : పీహెచ్సీ వైద్యాధికారిణి డాక్టర్ హేమలత



**గంట్యాడ, జూన్ 2 ( మనసులో మాట):**

మలేరియా రహిత సమాజం అందరి లక్ష్యం కావాలని ఆ దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, మంగళవారం గంట్యా డలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యా ధికారిణి డాక్టర్ హేమలత పిలుపుని చ్చారు. జాతీయ మలేరియా వ్యతిరేక మాసోత్సవాలలో భాగంగా గంట్యాడ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారిణి డాక్టర్ హేమలత ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ర్యాలీ, అవగాహన కా ర్యక్రమాలు నిర్వహించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి పలు నినాదాలు చేసుకుంటూ గ్రామా పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సామూహిక ప్రతిజ్ఞ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా డాక్టర్ హేమలత మాట్లాడుతూ, మలేరియా వ్యాధి బారిన పడకుండా తీ సుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగా హన కల్పించారు. మలేరియా వ్యాధికి దోమలు ప్రధాన కారణమని, దోమలు వ్యాప్తి చెందకుండా ఎప్పటికప్పుడు పరి సరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో గంట్యాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందితో పాటు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొ న్నారు.

# ఎన్సీసీ క్యాంపు అధీనంలోకి ప్రతిభా విద్యాలయం



**సబ్బవరం , జూన్ 2, మనసులో మాట:**

సబ్బవరం మండల కేంద్రంలో గల ప్రతిభా విద్యాలయం మంగళవారం నుంచి కేంద్ర ప్రభుత్వ అధీనంలో గల ఎయిర్ వింగ్ ఎన్. సీ. సీ క్యాంప్ అధీనంలోకి తీసుకున్నారని ప్రతిభా విద్యాలయం హై స్కూల్ డైరెక్టర్ ఆదిరెడ్డి శరత్ తేజ, కరస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ లు తెలిపారు.

భారత ప్రభుత్వం త్రివిధ దళాల్లో ఒక భాగమైన ఎయిర్ ఫోర్స్ కు సంబంధించిన శిక్షణను 10 రోజుల పాటు ఇక్కడ ప్రతిభా విద్యాలయం ఆవరణ ను కమాండర్స్ ఎంపిక చేసుకోగా, వారికి తగిన వసతి,సౌ కర్యం కల్పించేందుకు అంగీకారం తెలుపా మని, వారి క్రమశిక్షణ కు తగిన విధంగా పర్యవేక్షణకు హాజరయ్యే ఉన్నతాధికారుల కు సౌకర్య వంతంగా స్కూల్ ప్రాంగణం తీర్చి దిద్దామని వెల్లడించారు.

అలాగే ఈ ఏడాది విద్యా సంవత్సరం నుంచి ఇక్కడ నిర్వహిస్తున్న ఎయిర్ వింగ్ ఎన్ సీ సీ క్యాంప్ లో కి ప్రతిభా విద్యాలయం వి ద్యార్థులకు అవకాశం కల్పించారని ప్రతిభ యాజమాన్యం ప్రకటించింది.

దీంతో ఉమ్మడి విశాఖ జిల్లా లో అంతర్జా తీయ విద్యా ప్రమాణాలతో పాటు జాతీయ విశ్వవిద్యాలయాల ఏర్పాటు, జరిగిన నేప థ్యంలో ఇలాంటి త్రివిధ దళాల శిక్షణలు రావటంతో సబ్బవరం భవిషత్ లో ఎడ్యుకే షనల్ హబ్ గా తయారవ టా నికి ఎంతో దూరం లేదని గూగుల్ డేటా సెంటర్ లు లాంటి భారీ ప్రాజెక్ట్ ల కు సంబంధించిన అనుబంధ సంస్థలు ఇక్కడికి వచ్చే అవకా శాలు ఉన్నాయని ప్రజలు భావిస్తున్నారు.

మనసులోమాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

# ఏఐ సాంకేతికతతో చిన్నారుల ఆరోగ్య సమస్యల ముందస్తు గుర్తింపు

- అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు మెరుగుదలకు ప్రత్యేక కార్యాచరణ...
- జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి




**పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి, జూన్ 2 :**

చిన్నారుల ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి వారికి సకాలంలో వైద్య సేవలు అందించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించాలని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్‌లోని పి.జి.ఆర్.ఎస్ హాల్‌లో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "06 సంవత్సరాల పిల్లలకు ఏఐ ఆధారిత ఈసీడీ స్క్రీనింగ్" జిల్లా స్థాయి రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి భాస్కరరావు, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ కనకదుర్గ, డా. జగన్మోహన్‌లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పిల్లల ఎదుగుదలలో లోపాలు, పోషకాహార సమస్యలు, ఆరోగ్య సంబంధిత ఇబ్బందులను ముందుగానే గుర్తించడం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సాంకేతిక విధానాలపై క్షేత్రస్థాయి సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించడం ద్వారా చిన్నారులకు మరింత మెరుగైన సేవలు అందించవచ్చన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును మెరుగుపరచేందుకు సిబ్బందిని పనితీరు ఆధారంగా ఏ, బీ, సీ కేటగిరీలుగా వర్గీకరించి వెనుకబడిన కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. పోషణ్ ట్రాకర్ డేటాను విశ్లేషించి సమస్యను గుర్తించి పరిష్కరిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి కె. సుధ, జిల్లా విద్యాశాఖ అధికారి రవిబాబు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఏపీఎస్ఎస్డీసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మలేరియా నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : డా. రేఖ

**హుకుంపేట జూన్ 2 మనసులు మాట**



హుకుంపేట మండలంలోని ఉప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉప్ప వారపు సంతలో మలేరియా వ్యాధిపై అవగాహన ర్యాలీ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డా. రేఖ మాట్లాడుతూ, మలేరియా వ్యాధి దోమల ద్వారా వ్యాపిస్తుందని, ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దోమతెరలు వినియోగించాలని, జ్వరం వచ్చిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలని ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. గ్రీష్మ, విస్తరణ అధికారి మహేష్, సూపర్‌వైజర్ మోహనరావు మరియు ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# హెల్మెట్ లేకుంటే జరిమానా తప్పదంటున్న పోలీసులు

**అనంతగిరి జూన్ 2 మనసులో మాట**





అల్లూరి జిల్లా అనంతగిరి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ శంకర్ ఆదేశాల మేరకు మంగళవారం వాహనాలు తనిఖీలు నిర్వహించారు విధులు నిర్వహిస్తున్న అనంతగిరి పోలీస్ కానిస్టేబుల్ పి వివేక్ పి వివేక్ మాట్లాడుతూ ప్రయాణ సమయంలో ప్రయాణికులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల కాంపౌండ్ దగ్గర పలు వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించని వారికి 1035 రూపాయలు చాలానా విధించి వాహనదారులకు అవగాహన పరిచారు వాహనదారులు కారు నడిపేటప్పుడు డ్రైవర్ తో సహా ప్రయాణికులందరూ సీటు బెల్టు తప్పనిసరి ధరించుకోవాలని కోరారు. ఇందుకుగాను ప్రతి ప్రయాణికుడు కిలో మీటర్ దూరం వెళ్లాలన్న హెల్మెట్ తప్పనిసరిగా ధరించవలసి ఉందని ఆయన పేర్కొన్నారు

# నక్కలపేటకు.. 'దారేది'..?




- నిరసన వ్యక్తం చేస్తున్న స్థానికులు
- పట్టించుకోని కూటమి నేతలు

**పాలకొండ, మే2,మనసులో మాట:**

పాలకొండ పట్టణంలోని నక్కలపేట వీధి వాసులకు సరికొత్త సమస్య ఎదురైంది. శ్రీ షిర్డిసాయి బాబా ఆలయం వెనుక భాగంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో ఇటీవల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించారు. చాలా శుభపరిణామం. కానీ ఆ కేంద్రంగా ఎదురు ఉన్న నక్కలపేటకు దారి లేకుండా ప్రహరీ గోడ నిర్మాణం పై స్థానికులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పట్టణ ఆరోగ్య అభివృద్ధి కేంద్రం ప్రారంభోత్సవం రోజున స్థానికులు కూటమి నేతలకు వినతిని సమర్పించుకున్నారు. ఆ దారి స్థానికులతోపాటు ఆ ప్రాంతములో ఉన్న సత్యసాయి స్కూల్, ఇందిరా నగర్, వడమ కాలనీ వాసులకు పట్టణ ఆరోగ్య కేంద్రానికి సులువైన మార్గం. అటువంటి మార్గంలో ప్రహరీ గోడ నిర్మించి స్థానికులను ఇబ్బంది పాలచేయడం పట్ల సర్వత్ర ఆగ్రహం వ్యక్తమవుతుంది. ఇప్పటికైనా కూటమి నేతలు స్పందించి పట్టణ ఆరోగ్య కేంద్రం గుండా నక్కలపేటకు దారి ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.ప్రహరీ గోడ వద్ద చిన్న గేటు ఏర్పాటు చేయాలని,లేనిపక్షంలో తాము నిరసనను తీవ్రతరం చేస్తామని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా హనుమాన్ మొదటి వార్షికోత్సవం

**ఎలమంచిలి టౌన్, జూన్ 2,మనసులో మాట,**



మండలం లైను కొత్తూరు గ్రామంలో శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి మొదటి వార్షికోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. గ్రామస్తులు ఉదయారు గంటల నుండి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు ఆచరించారు.ఈ సందర్భంగా ఎలమంచిలి టిడిపి, జనసేన నాయకులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు గొర్లె నానాజీ, జనసేన పార్టీ అధ్యక్షులు బొద్దపు శ్రీనివాసరావు, రూరల్ టిడిపి పార్టీ అధ్యక్షుడు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, సోమునాయుడు, పైడి రెడ్డి, నాయుడు, స్వామివారిని దర్శించుకుని తీర్థం ప్రసాదంలో స్వీకరించారు.

# ముగిసిన బాక్సింగ్ సమ్మర్ క్యాంపు

**విజయనగరం టౌన్, జూన్ 2 (మనసులో మాట) :**



బాక్సింగ్ ఒక క్రమశిక్షణతో కూడుకున్న క్రీడ అని, ఆడపిల్లలకు సెల్ఫ్ డిఫెన్స్ ఆక్టివిటీగా ఉపయోగపడుతుందని టూ టౌన్ ఎస్ఐ కొండపల్లి ప్రమీల తెలిపారు. స్థానిక గాజులరేగలో నిర్వహించిన బాక్సింగ్ సమ్మర్ క్యాంప్ ను మంగళవారంతో ముగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ ప్రమీల మాట్లాడుతూ క్రీడల ద్వారా క్రమశిక్షణ, సత్ప్రవర్తన అలవడుతాయని, వాటిని నిజ జీవితంలో కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గాజులరేగ 48వ వార్డు కార్పొరేటర్ నడిపిల్లి ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, కోచ్లు పాల్గొన్నారు.

# సాంకేతిక నైపుణ్యాలు అలవర్చుకోవాలి : జాయింట్ కలెక్టర్ జేసీ





- **శ్రీకాకుళంలో 'ల్యాబ్ ఆన్ వీల్స్' బస్సు ప్రారంభం**

**శ్రీకాకుళం, జూన్ 2 (మనసులో మాట) :**

నేటి తరం విద్యార్థులు భవిష్యత్తు సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ నైపుణ్యాలు, ఆవిష్కరణాత్మక దృక్పథాన్ని అలవర్చుకోవాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలు, ఆవిష్కరణాత్మక ఆలోచనలు, సైన్స్ అండ్ టెక్నాలజీపై ఆసక్తి పెంపొందించడమే లక్ష్యంగా 'ల్యాబ్ ఆన్ వీల్స్' బస్ స్కిల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. శ్రీకాకుళం నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. గ్రామీణ, పట్టణ ప్రాంతాల విద్యార్థులకు సైతం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరువ చేసేందుకు ఏపీఎస్ఎస్డీసీ ల్యాబ్ ఆన్ వీల్స్ ద్వారా చేస్తున్న ప్రయత్నం అభినందనీయమన్నారు. ఈ మొబైల్ ల్యాబ్‌లో విద్యార్థులకు రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కోడింగ్, 3డి ప్రింటింగ్, ఎలక్ట్రానిక్స్ వంటి ఆధునిక అంశాలపై ప్రాయోగిక శిక్షణ ఇస్తారని చెప్పారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి కె. సుధ, జిల్లా విద్యాశాఖ అధికారి రవిబాబు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఏపీఎస్ఎస్డీసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన నిర్వాహకులకు అవగాహన సదస్సు!.



- **రుచికరమైన, పౌష్టికాహారాన్ని అందించాలి**
- **డీఈఓ రామకృష్ణారావు**

**అనంతగిరి, జూన్ 2( మనసులో మాట ):**

అల్లూరి జిల్లా అనంతగిరి పాఠశాలల్లో వంట తయారీలో పరిశుభ్రత పాటించడంతో పాటు విద్యార్థులకు పోషక విలువలతో కూడిన రుచికరమైన ఆహారాన్ని అందించాలని జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) డాక్టర్ కె. రామకృష్ణారావు సూచించారు. మండలంలోని శివలింగపురం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో మంగళవారం మధ్యాహ్న భోజన నిర్వాహకులకు మండల స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డీఈఓ రామకృష్ణారావు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించేందుకే విద్యాశాఖ 'పీఎం పోషణ్' కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. గిరిజన ప్రాంత విద్యార్థుల

# కరవు నేలలో పచ్చని విప్లవం

- **జిల్లా కలెక్టర్ చొరవతో కోటసీతారాంపురం రైతులు సాధించిన విజయం**

**పార్వతీపురం జూన్ 2 మనసులో మాట జిల్లా ప్రతినిధి**



ఒకప్పుడు తాగునీటికి సైతం అల్లాడిన ఆ ఊరు నేడు పచ్చని పంటలతో, సిరులతో కళకళలాడుతోంది. ఎండమావుల నేలగా మారిన ఆ గ్రామం జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి చూపిన చొరవతో ఇప్పుడు జిల్లాలోనే ఒక ఆదర్శవంతమైన గా నిలిచింది. అదే పార్వతీపురం మన్యం జిల్లా సీతానగరం మండలంలోని కోటసీతారాంపురం గ్రామం ఒకప్పుడు కరవు కోరల నుంచి నేడు ఆ గ్రామ రైతులు సాధించిన అద్భుత ప్రగతి ప్రయాణం ఇది. గత కొన్నేళ్ల క్రితం వరకు కోటసీతారాంపురం అంటే కరవుకు, వలసలకు కేరాఫ్ అడ్రస్. నీటి కొరత వల్ల వ్యవసాయం సాగక, ఉపాధి దొరక్క ఊర్లోని యువతంతా హైదరాబాద్, విశాఖపట్నం వంటి మహా నగరాలకు వలస బాట పట్టే వారు. ఉన్న ఊరిని వదిలి, కూలీలుగా మారడం ఆ గ్రామ ప్రజల జీవితాల్లో నిత్య కృత్యమైంది. ఇటువంటి తరుణంలో జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి చూపిన చొరవతో గ్రామ ముఖచిత్రమే పూర్తిగా మారి మరేందరికో ఆదర్శంగా నిలిచింది. చీకటిలో ఉండే తమ జీవితాలను వెలుగులోకి మార్చిన జిల్లా కలెక్టర్‌కు, గ్రౌండ్ వాటర్, వ్యవసాయ శాఖ అధికారులకు రైతులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు. ప్రభుత్వ ప్రోత్సాహం, అధికారుల సరైన ప్రణాళిక, రైతుల పట్టుదల కలిస్తే కరవు నేలనైనా సస్యశ్యామలం చేయవచ్చని కోటసీతారాంపురం నిరూపించింది.

# శతాబ్దాలు గడుస్తున్న పూర్తికాని కొనుగోలు కేంద్రం





- **శిథిలం కావడంతో పశువుల దొడ్డగా మారిన భవనం**

**అనంతగిరి జూన్ 2 మనసులో మాట**

అల్లూరి జిల్లా అనంతగిరి మండలం వాలసి గ్రామంలో నిర్మాణపు దశలోనే నిలిపివేసిన కొనుగోలు కేంద్రం పూర్తిగా శిథిలం అవడంతో పశువుల దొడ్డగా ఉపయోగపడుతున్న భవనమని వాలాసి గ్రామైక్య సంఘ సభ్యులు కొర్ర గుండమ్మ సిర్గం రాజులమ్మ కుర్ర గౌరమ్మ తెలిపారు కొనుగోలు కేంద్రం 2006 లో ప్రారంభమైన ఈ భవన నిర్మాణం శతాబ్దాలు గడుస్తున్న ఇప్పటికీ పూర్తి కాలేదు 2026 లో రెండు లక్షల రూపాయలతో ఇందిరా క్రాంతి పథకం నిధులు కేటాయించి వాలాసి పంచాయితీ వాలాసి గ్రామంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో వాలసి నిమ్మలపాడు బొడ్డపాడు గ్రామైక్య సంఘాలకు సంబంధించి 35 స్వయం సహాయక సంఘాలకు కలుపుకొని గతంలో ఉన్న సి ఎఫ్ కమ్యూని స్పెషలిస్ట్ చీడగా నాగేష్ ముగ్గురు గ్రామైక్య సంఘ సభ్యులకు ఆధ్వర్యంలో జరిగిన నిర్మాణపు పనులు పూర్తికాకుండా అర్ధంతరంగా పనులు నిలిపివేయడంతో శిథిలమైన ఈ భవనంలో గ్రామానికి చెందిన కొంతమంది రైతులు వారి దుక్కి పశువులను పశువులపాకగా ఉపయోగించుకుంటున్నారని సంఘ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు

# స్వచ్ఛ రథం ను ప్రారంభించిన నాయకులు

**పాయకరావుపేట జూన్ 2 మనసులో మాట.**



రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు పాయకరావుపేట గ్రామ పంచాయతీకి ఏర్పాటు చేసిన స్వచ్ఛ రథం ను ఎంపీడీవో సమక్షంలో నాయకులు ప్రారంభించారు.చెత్త రిక్షాలను పంచాయతీ కార్యదర్శులకు అందించారు.మండల పరిధిలో 17 గ్రామాలకు రిక్షాలు మంజూరయ్యాయి.ఈ కార్యక్రమం రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెది రెడ్డి చిట్టిబాబు,టిడిపి మండల అధ్యక్షుడు చింతలపు పద్దు,పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాల బాబు,బొంది కాశీ విశ్వనాథ్,కంకిపాటి వెంకటేశ్వరరావు,చిక్కాల శ్రీను,గిరిధర్,మలిపెద్ది వెంకట రమణ,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA

# జిల్లాలో పారిశ్రామికాభివృద్ధికి వేగంగా అడుగులు





**విజయనగరం (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, జూన్ 2:**

జిల్లాలో కొత్తగా ఏర్పాటు కాబోతున్న వివిధ పారిశ్రామిక ప్రాజెక్టులు, ఫ్యాక్టరీలకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని తమ ఛాంబర్లో మంగళవారం నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్. సేథు మాధవన్తో కలిసి ఆయన ఆర్డీవోలు, తాసిల్దార్లతో విస్తృతంగా చర్చించారు. నిర్దేశిత గడువులోగా భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసి పారిశ్రామికవేత్తలకు భూములను అప్పగించాలని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ప్రభుత్వ మరియు పారిశ్రామిక అవసరాల కోసం జిల్లాలోని ప్రతి మండలంలో కనీసం 100 ఎకరాలకు తగ్గకుండా ప్రభుత్వ లేదా అసైన్డ్ భూములను ముందస్తుగా గుర్తించి సిద్ధంగా ఉంచాలని తాసిల్దార్లకు సూచించారు. పరిశ్రమల స్థాపన కోసం భూములు కోల్పోతున్న స్థానిక రైతులకు పూర్తి న్యాయం జరిగేలా చూడాలని, ఆయా పరిశ్రమల్లోనే వారికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేకంగా కృషి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో ప్రతిపాదిత, ప్రస్తుతం పరిశీలనలో ఉన్న పలు కీలక ప్రాజెక్టుల భూ అవసరాలు, వాటి ప్రస్తుత స్థితిగతులపై చర్చించారు. బయోన్యూట్రిషన్ ఫుడ్స్ మరియు ప్రిసిషన్ ఫెర్షిషన్ ఫెర్మెంటేషన్ రంగంలో రూ. 1,440 కోట్ల భారీ పెట్టుబడితో ప్రతిపాదించిన ఉమెనోవా ఆగ్రో ఫుడ్ పార్క్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్టు ద్వారా దాదాపు 2,500 మందికి ప్రత్యక్షంగా, 10,000 మందికి పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఈ ప్రాజెక్టుకు 160 ఎకరాల భూమి అవసరం కాగా, సంస్థ ప్రతినిధులు ఇప్పటికే కొండకిండాం ప్రాంతాన్ని సందర్శించారు. అయితే, ప్రాజెక్టు స్థాపనకు పక్క గ్రామంలో అదనపు భూమి కావాలని వారు కోరడంతో, ఆ మేరకు భూసేకరణ సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మామిడి, పనస పండ్ల ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు కోసం రూ. 50 కోట్ల పెట్టుబడితో ముందుకు వచ్చిన సన్‌రైజ్ నేచర్ ఫుడ్స్ ద్వారా 300 మందికి ప్రత్యక్షంగా, 50 మందికి పరోక్షంగా ఉపాధి లభించనుంది. భోగాపురం మండలం కొంగవానిపాలెం గ్రామంలోని 20 ఎకరాల అసైన్డ్ భూములను ఈ ప్రాజెక్టుకు కేటాయించాలని నిర్వాహకులు కలెక్టర్‌కు విజ్ఞప్తి చేయగా, సదరు భూముల కేటాయింపుపై తక్షణమే సాధ్యాసాధ్యాల నివేదిక సమర్పించాలని భోగాపురం తాసిల్దార్‌ను కలెక్టర్ ఆదేశించారు.

# రాష్ట్ర స్థాయి రగ్బీ క్రీడా పోటీలకు నలుగురు క్రీడాకారులు ఎంపిక



**నర్సీపట్నం రూరల్, జూన్ 2, (మనసులో మాట) :**

ఈనెల 6 7 8 తేదీలలో పల్నాడు జిల్లాలో జరగబోయే రాష్ట్రస్థాయి రగ్బీ క్రీడా పోటీలకు నర్సీపట్నం నుండి నలుగురు క్రీడాకారులు ఎంపికయ్యారు. ఈనెల 1న జిల్లాలోని అచ్యుతాపురం భోగాపురం మైదానంలో అనకాపల్లి జిల్లా రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ 18 బాలబాలికల జట్లు ఎంపికలు జరిగాయి. ఈ ఎంపిక పోటీలలో నర్సీపట్నం ప్రాంతవాసులైన ఆర్.వినయ్ పార్థసారథి, ఎస్ గణేష్, కె గుణశేఖర్, ఎం భార్గవతేజ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నలుగురు జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరచి జూన్ 6,7,8 తేదీలలో పల్నాడు జిల్లాలో జరగబోయే రాష్ట్ర స్థాయి క్రీడలలో పాల్గొంటారని అసోసియేషన్ సభ్యుడు, నర్సీపట్నం కబడ్డీ కోచ్ మజ్జి సాయి వెంకట హరినాథ్ తెలిపారు.

# డిజిటల్ యుగంలో స్మార్ట్‌ఫోన్ వినియోగం – జాగ్రత్తలు మరియు బాధ్యతలు

- **జిల్లా బాలల సంరక్షణ అధికారి అల్లు సత్యనారాయణ...**



**కురుపాం, జూన్ 02:**

పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఎన్ ప్రభాకర రెడ్డి ఆదేశాల మేరకు, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి టి. కనకదుర్గ ఆధ్వర్యంలో గరుగుబిల్లి మండలం, సంతోషిపురం గ్రామంలో "డిజిటల్ యుగంలో స్మార్ట్‌ఫోన్ వినియోగం - జాగ్రత్తలు మరియు బాధ్యతలు" అనే అంశంపై కిశోర బాలికలతో ముఖాముఖి సంభాషణ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బాలల సంరక్షణ అధికారి అల్లు సత్యనారాయణ మాట్లాడుతూ, యుక్తవయస్కులకు స్మార్ట్ ఫోన్ అధిక వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు మరియు స్క్రీన్ టైమ్ నియంత్రణపై అవగాహన కల్పించారు. అదేవిధంగా స్మార్ట్ ఫోన్‌లను అవసరమైన మేరకు మాత్రమే ఉపయోగించాలని, అధిక స్క్రీన్ టైమ్ కారణంగా కంటి సమస్యలు, నిద్రలేమి, ఏకాగ్రత లోపం, చదువుపై ఆసక్తి తగ్గడం, మానసిక ఒత్తిడి వంటి సమస్యలు తలెత్తే అవకాశముందని తెలిపారు

# కీబోర్డ్ స్వరాలతో గిన్నిస్ ఘనత



**రాంబిల్లి జూన్ 2 మనసులో మాట**

సంగీత సాధనతో ప్రపంచ వేదికపై మరోసారి తన ప్రతిభను చాటుకున్న అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం నారాయణపురానికి చెందిన నగిరెడ్డి ప్రభాకర్ (మోజెస్) రెండోసారి గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించి అరుదైన ఘనతను అందుకున్నారు.

మూడు నెలల క్రితం హైదరాబాద్‌లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ లండన్ ప్రతినిధుల ఆధ్వర్యంలో నిర్వహించిన కీబోర్డ్ వాయిద్య పోటీల్లో ఆయన విశిష్ట ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో 22 దేశాలకు చెందిన సుమారు 2,000 మంది కళాకారులు పాల్గొన్నారు. వీరిలో 70 సంవత్సరాల లోపు వయస్సు గల 777 మంది కళాకారులు ఒక గంటపాటు అవిరామంగా కీబోర్డ్ వాయించి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు విజేతలుగా ఎంపిక చేశారు.

ఇటీవల హైదరాబాద్ గచ్చిబౌలిలోని విక్టరీ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో విజయవాడకు చెందిన హల్లెల్ మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకుడు ఆగస్టిన్ దండింగి చేతుల మీదుగా నగిరెడ్డి ప్రభాకర్‌కు గిన్నిస్ వరల్డ్ రికార్డు ధ్రువీకరణ పత్రం అందజేశారు.

ప్రపంచ రికార్డుల పుటల్లో తన పేరును మరోసారి లిఖించుకున్న ప్రభాకర్, యువ కళాకారులకు ఆదర్శంగా నిలుస్తున్నారని సంగీతాభిమానులు ప్రశంసిస్తున్నారు. ఈ అరుదైన విజయంతో నారాయణపురం గ్రామానికి, అనకాపల్లి జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రశాంతంగా ఎస్ఎస్సీ అడ్వాన్స్డ్ పరీక్షలు

- **జిల్లా విద్యాశాఖాధికారి పి. బ్రహ్మాజీరావు**

**పార్వతీపురం, జూన్ 2:**

జిల్లాలో 4 పరీక్షా కేంద్రాల్లో జరుగుతున్న పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ, ఏపిఓఎస్ఎస్ పది, ఇంటర్మీడియట్ పరీక్షలు మంగళవారం ప్రశాంతంగా జరిగాయని జిల్లా విద్యాశాఖాధికారి పి. బ్రహ్మాజీరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం సాంఘీక, గణితం, రసాయన, మరియు ఆర్థిక శాస్త్రం పరీక్షలు నిర్వహించడం జరిగిందని వివరించారు. ఎటువంటి ఇబ్బందులు రాకుండా పరీక్షలు సజావుగా జరిగాయని పేర్కొన్నారు. ఎస్ఎస్ సి లో 140 మంది విద్యార్థులు పరీక్షలు రాయవలసి ఉండగా 102 మంది విద్యార్థులు పరీక్షలు రాసారని చెప్పారు. అలాగే ఏపిఓఎస్ఎస్ పది మరియు ఇంటర్మీడియట్ పరీక్షలకు 138 విద్యార్థులు పరీక్షలు రాయాలని కానీ 105 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని అన్నారు. హాజరుశాతం పది సప్లిమెంటరీకి 72.85 శాతం కాగా, ఏపిఓఎస్ఎస్ పది మరియు ఇంటర్మీడియట్ పరీక్షలకు 76.08 శాతం నమోదు అయిందని పేర్కొన్నారు. స్క్వాడ్ సిబ్బంది మొత్తం 6 పరీక్షా కేంద్రాలలో తనిఖీలు నిర్వహించారని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# పైడమ్మ తల్లి జాతరలో కన్నబాబు భక్తిశ్రద్ధలు

**నాతవరం జూన్ 1 (మనసులో మాట)**

నాతవరం మండలం వెదురుపల్లి గ్రామంలో మంచినీళ్లు ట్యాంక్ లు పరిస్థితి ఎంత దురదృష్టకరంగా మారాయి ఎదురుపల్లి ప్రజలకు ఈ ట్యాంకుల నీలే ఆధారం ట్యాంకులు చుట్టూ పిచ్చి మొక్కలు మురికి నీరుతో ఈ ట్యాంకులు మునిగి ఉన్నాయి ఈ ట్యాంకులో నీళ్లు తాగితే ప్రజలు ఆరోగ్య సమస్యలు ఎన్నో తలెత్తుతాయి ఈ ట్యాంకు లోని ఏ రోజు కూడా బీజింగ్ పౌడర్ వేయడం కానీ క్లీనింగ్ చేయడం కానీ జరగలేదు ఈ ట్యాంకులు చూసి ప్రజలు ఆందోళన చెందుతున్నారు . ఈ ట్యాంకుస్టు మొరిగినీరుతో నిండివండడం వల్ల దోమల ఎన్నో ఉన్నాయి ఈ నీరు తాగడం వల్ల ప్రజలకు డెంగ్యూ మలేరియా జ్వరాలు వచ్చే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా స్కూల్ బిల్డింగ్ ట్యాంకు దగ్గరగా ఉండటం వల్ల స్కూల్లో ఉన్న పిల్లలకు కూడా వ్యాధులు సోకే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దీనికి కారణం అధికారుల నిర్లక్ష్య ధోరణి వల్లే ఈ ట్యాంకుల పరిస్థితి ఎలా ఉందని అంటున్నారు దీనిపై అధికారులు వెంటనే స్పందించి ఈ మంచినీటి ట్యాంకులను క్లీనింగ్ చేయాలని కోరారు. ప్రభుత్వం లక్షలు లక్షలు పెట్టి టాంకులు కట్టిస్తే మెయింటినెన్స్ లేక ఎలా అవుతుందని అంటున్నారు

# హైటెక్ పరిశ్రమ ఉద్యోగి అనుమానాస్పద మృతి

**రాంబిల్లి జూన్ 2 మనసులో మాట**



రాంబిల్లి మండలంలోని హైటెక్ పరిశ్రమలో పనిచేస్తున్న పిల్లి అప్పారావు (44) అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన కలకలం రేపింది. ఈ ఘటనపై సీఐ నరసింగరావు తెలిపిన వివరాల ప్రకారం, అప్పారావు మృతి చెందినట్లు సమాచారం అందడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి . అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారన్నారు . మృతికి గల కారణాలపై అన్ని కోణాల్లో విచారణ చేపట్టి .

# పూడిక తీత పనులు పరిశీలన




**విజయనగరం టౌన్, జూన్ 2 (మనసులో మాట) :**

ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా కమిషనర్ బాలస్వామి ఆదేశాలతో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి నగరంలో పలుచోట్ల జరుగుతున్న కాలువల్లో పూడిక తీత పనులను మంగళవారం పరిశీలించారు. వైఎస్సార్ నగర్ ప్రాంతంలో 41వ సచివాలయ పరిధిలో ప్రధాన కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారాలను జెసిబిల సహాయంతో తొలగించి వేశారు. ప్రక్షాళన చేసిన చెత్తాచెదారాలను అక్కడి నుంచి వెంటనే తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. ఆయా కార్యక్రమాలను ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి దగ్గరుండి పర్యవేక్షించారు. సిబ్బందికి తగు సూచనలు చేశారు. రానున్న వర్షాకాలంలో ఎక్కడ నీరు నిలవ లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ క్లీన్ స్వీప్ కార్యక్రమం విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

# వైసీపీ ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ (సర్) పై అవగాహన సదస్సు





- **నాయకులు ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి**
- **జిల్లా వైసీపీ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ పిలుపు**

**ఎచ్చెర్ల జూన్ 2 (మనసులో మాట):**

వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి దిశానిరద్దేశంతో శ్రీకాకుళం జిల్లా వైసీపీ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ ముఖ్య అతిధిగా, ఎచ్చెర్ల నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు మరియు వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త గొర్లె కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. రణస్థలం మండలకేంద్రంలోని ఒక ప్రైవేట్ కన్వెన్షన్ నందు ఎస్ ఐ ఆర్ (స్పెషల్ ఇంటెన్షవ్ రివిజన్ ) పై వైసీపీ బూత్ లెవెల్ ఏజెంట్లకు వైస్సార్సీపీ నాయకులకు అవగాహనా సధస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిధి గా పాల్గొన్న జిల్లా వైసీపీ పరిశీలకులు కుంభ రవిబాబు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ తో అడ్డగోలుగా ఓట్లు తొలగింపు కార్యక్రమం జరుగుతుందని వైసీపీ నాయకులు, ఏజెంట్ లు అప్రమత్తం గా ఉండాలని సూచనలు చేశారు నియోజకవర్గం ఇంచార్జ్ గొర్లె కిరణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికలసంఘం నిర్వహిస్తున్న ఎస్ ఐ ఆర్ పై ప్రతిఒక్క వైసీపీ నాయకుడు బూత్ లెవెల్ ఏజెంట్ లు అవగాహన కలిగి ఉండి వైసీపీకి పడే ఓటును అన్యాయంగా తొలగించబడుకుండ కాపాడాలని సూచించారు.

# మత్స్యగుండంలో యోగాంధ్ర–2026 ఏర్పాట్ల పరిశీలన

- **జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ**

**పాడేరు రూరల్(హుకుంపేట) జూన్ 2 మనసులో మాట:**



'యోగాంధ్ర ఉద్యమం-2026' కార్యక్రమంలో భాగంగా ఈ నెల 8వ తేదీన హుకుంపేట మండలం మఠం పంచాయతీ పరిధిలోని ప్రముఖ పుణ్య క్షేత్రం మత్స్యగుండం వద్ద నిర్వహించనున్న యోగా కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ మంగళవారం పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆమె సంబంధిత జిల్లా అధికారులతో కలిసి మత్స్యగుండం ప్రాంతాన్ని సందర్శించి, యోగా కార్యక్రమం నిర్వహించనున్న స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు, భద్రతా చర్యలు, తాగునీరు, పారిశుద్ధ్యం, రవాణా, ఇతర మౌలిక వసతుల కల్పనపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.

యోగ కార్యక్రమంలో పాల్గొనే వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమ నిర్వహణలో నాణ్యత, భద్రతా ప్రమాణాలను పాటిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

ఈ పర్యటనలో మాజీ సర్పంచ్ మఠం శాంతికుమారి, మండల తహసీల్దార్, శ్రీనివాస్ ఎంపీడీవో రమాదేవి, జిల్లా మరియు మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల సూచనలతో అభినయ్ దర్శన్ పాదయాత్రకు విరామం

- **రెండు నెలల అనంతరం పాదయాత్ర ప్రారంభిస్తామని ప్రకటన**

**నర్సీపట్నం రూరల్, జూన్ 2, ( మనసులో మాట) :**



ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన అభినయ్ దర్శన్ రాజకీయ పాదయాత్రకు పోలీసుల సూచనలతో బ్రేక్ పడింది. ఆయనపై పెట్టిన కేసులో మంగళవారం చింతపల్లి కోర్టుకు హాజరైన ఆయన తిరుగు ప్రయాణంలో నర్సీపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ, తన కేసులో చార్జీ షీట్ వేయడానికి సుమారు రెండు నెలల సమయం పట్టే అవకాశం ఉన్నందున పోలీసుల సూచనలతో తాను పాదయాత్రను వాయిదా వేసుకున్నానని తెలిపారు. మరో రెండు నెలల అనంతరం తిరిగి పాదయాత్ర ప్రారంభిస్తామన్నారు. తన కేసును జూలై 17 కు కోర్టు వాయిదా వేసిందని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. చట్టంపై, న్యాయ స్థానంపై తనకు అపారమైన గౌరవం ఉందన్నారు. రాజకీయ పాదయాత్రకు విరామం ఇస్తున్నాం కానీ ప్రజా సమస్యలపై కార్యాచరణకు విరామం ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో 30 ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గాలు ఉన్నాయని, ఈ విరామ సమయంలో ఆ నియోజకవర్గాల ప్రజలను కలుస్తామని తెలిపారు.

# స్మార్ట్ కిచెన్లు రద్దుచేసి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- భోజన పథకం యూ నియన్ డిమాండ్



**సాలూరు, జూన్ 2,(మనసులో మాట) :**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పాఠశాల భోజన పథకంలో స్మార్ట్ కిచెన్ లో పేరుతో పథకాన్ని పెట్టాలని నిర్ణయాన్ని వెంటనే విరమించుకొని, అందులో పని చేస్తున్న కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనాలు చెల్లించాలని భోజన పథకం కార్మికుల సంఘం, సిఐటియు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మన్యం జిల్లా సాలూరు పట్టణంలో భోజన పథకం కార్మికుల శిక్షణ కార్యక్రమం సందర్భంగా భోజన విరామం సమయంలో భోజన కార్మికుల ఎదుర్కొంటున్నటువంటి సమస్యలపై నిరసన తెలియజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి భోజన పథకం కార్మికుల సంఘం గౌరవాధ్యక్షులు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్ వై నాయుడు, భోజన పథకం కార్మికుల సంఘం నాయకులు రేవతి, లక్ష్మి , షేక్ షాజు, చొక్కాపు సుశీల మాట్లాడారు.

రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చాక కార్మికుల సమస్యలు పరిష్కారం చేస్తారు అనే ఆశతో కార్మిక వర్గం ఉన్నారని ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు గడుస్తున్నా భోజన పథకం కార్మికులు ప్రధాన సమస్యలు ఏవి నేటికీ పరిష్కారం చేయలేదని తీవ్ర నిరాశలో ఉన్న కార్మిక వర్గానికి, మరింత నిరాశ మిగిల్చేలా స్మార్ట్ కిచెన్ల పేరుతో పథకాన్ని తప్పుదోవ పట్టించే కార్యక్రమం ప్రభుత్వం చేస్తుందని తెలిపారు.

## గరిమండ వారపు సంతలో మంప పోలీసుల అవగాహన సదస్సు





**కొయ్యూరు జూన్ 2 (మనసులో మాట):**

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంప పోలీస్ స్టేషన్ పరిధిలోని గరిమండ గ్రామంలో నిర్వహించే వారపు సంతను సబ్ ఇన్స్పెక్టర్ సీదరి శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా మారుమూల గ్రామాల నుండి సంతకు వచ్చిన ప్రజలు, వ్యాపారులతో ఆయన నేరుగా ముఖాముఖి మాట్లాడారు. వారి గ్రామాల్లోని సామాజిక, ఆర్థిక పరిస్థితులను, వారు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంతకు వచ్చిన ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ, మహిళలు, బాలికల భద్రతకు ప్రభుత్వం, పోలీస్ శాఖ కల్పిస్తున్న రక్షణ చర్యల గురించి వివరించారు. మహిళలు వేధింపులకు గురైతే భయపడకుండా పోలీసులను ఆశ్రయించాలని, అత్యవసర సమయాల్లో పోలీసు సహాయం ఎలా పొందాలో అవగాహన కల్పించారు. అలాగే, ప్రస్తుత రోజుల్లో పెరుగుతున్న ఆన్లైన్ సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# స్మార్ట్ ఫోన్ల వినియోగం – జాగ్రత్తలు మరియు బాధ్యతలు పై అవగాహన

- అవగాహన కల్పిస్తున్న అంగన్వాడీ కార్యకర్త పి హేమలత

**మునగపాక, జూన్ 2, మనసులో మాట**

మునగపాక మండలం మునగ పాక గ్రామంలో స్మార్ట్ఫోన్ వినియోగం - జాగ్రత్తలు మరియు బాధ్యతలు" అనే అంశంపై కిశోర బాలికలతో ముఖాముఖి సంభాషణ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్త హేమలతమాట్లాడుతూ, అంగనవాడి కేంద్రం 8 లో నిర్వహించిన కార్యక్రమంలో,యుక్తవయస్సులకు స్మార్ట్ ఫోన్ అధిక వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు మరియు స్క్రీన్ టైమ్ నియంత్రణపై అవగాహన కల్పించారు.



అదేవిధంగా స్మార్ట్ ఫోన్లను అవసరమైన మేరకు మాత్రమే ఉపయోగించాలని, అధిక స్క్రీన్ టైమ్ కారణంగా కంటి సమస్యలు, నిద్రలేమి, ఏకాగ్రత లోపం, చదువుపై ఆసక్తి తగ్గడం, మానసిక ఒత్తిడి వంటి సమస్యలు తలెత్తే అవకాశముందని తెలిపారు. ముఖ్యంగా పిల్లలు మరియు యుక్తవయస్కులు సామాజిక మాధ్యమాలు, ఆన్లైన్ గేమ్స్కు బానిస కాకుండా తమ సమయాన్ని చదువు, క్రీడలు మరియు సృజనాత్మక కార్యక్రమాలకు కేటాయించాలని సూచించారు.

# విద్యార్థుల పరిశోధన కోసం పార్థివ దేహం అప్పగింత





- తండ్రి కోరికను నెరవేర్చిన కుమార్తె
- మరో ఇద్దరు జీవితాలకు వెలుగు

**విజయనగరం (మనసులో మాట) జూన్ 2 :**

జీవించినంత కాలం అనేక ధార్మిక, సామాజిక సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు తన మరణానంతరం కూడా వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం తన పార్థివదేహాన్ని ఉపయోగపడాలన్న ఆ తండ్రి కోరికను కుమార్తె పూసపాటి రమాదేవి నెరవేర్చారు.విశాఖ జిల్లా భీమునిపట్నం మండలం రాజులతాళ్లవలసకు చెందిన దాట్ల సూర్య అప్పలరాజు (87) వృద్ధాప్య సమస్యతో మంగళవారం మృతి చెందారు. మరణించిన తన తండ్రి కోరికను నెరవేర్చాలని కార్నియాలను దానం చేశారు.అదే విధంగా ఆయన పార్థివ దేహాన్ని అఖిలభారత శరీర అవయవదాతల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షిణగం శివాజీ సహకారంతో విజయనగరం ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అప్పగించారు. ఈ సందర్భంగా శరీర,అవయవదాతల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివాజీ మాట్లాడుతూ వైద్య విద్యార్థుల పరిశోధన నిమిత్తం తన మరణానంతరం పార్థివదేహాన్ని ప్రభుత్వం మెడికల్ కళాశాలకు అప్పగించాలన్న సూర్య అప్పలరాజు కోరికను నెరవేర్చిన ఆయన కుమార్తె రమాదేవికి అఖిల భారత శరీర, అవయవదాతల సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.మృతుని కోరిక మేరకు ఆయన కుటుంబ సభ్యులు విజయనగరం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంపీహెచ్ఓగా పనిచేస్తున్న,సామాజిక కార్యకర్త టీబీఎస్ వర్మ రాజుకు సమాచారం అందజేయడంతో సూర్య అప్పలరాజు పార్థివదేహాన్ని విజయనగరం ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అప్పగించినట్లు చెప్పారు.

# 5న అరకులోయ మండల ప్రజా పరిషత్ సర్వసభ సమావేశం

- ఎంపీడీవో వీసం ప్రసాద్



**అరకులోయ, జూన్ 2(మనసులో మాట):**

5న( శుక్రవారం) అరకులోయ మండల ప్రజా సమావేశం ఉదయం 10 గంటలనుండి మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు రంజపల్లి ఉషారాణి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు అరకులోయ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి వీసం ప్రసాద్ తెలిపారు. ఎంపీడీవో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ మండల సర్వ సభ సమావేశంలో మండల పరిధిలో అమలవుతున్న వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలు, గ్రామస్థాయి మౌలిక సదుపాయాల కల్పన, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం తదితర అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించటం జరుగుతుందని ఎంపీడీవో వీసం ప్రసాద్ పేర్కొన్నారు. అలాగే మండల అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలపై సభ్యుల అభిప్రాయాలు సూచనలు స్వీకరించి తగు నిర్ణయం తీసుకోనున్న మన్నారు. మండల ప్రజా పరిషత్ సర్వ సభ సమావేశానికి మండలానికి చెందిన ఎంపీటీసీలు, సంబంధిత శాఖల అధికారులు మరియు ప్రత్యేకఆహ్వానితులు తప్పనిసరిగా హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు.

మనసులోమాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా బర్రెలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

# మెగా రక్తదాన వైద్య శిబిరాలకు విశేష స్పందన




**గాజువాక (మనసులోమాట )జూన్ 2**

పెదగంట్యాడ ముసలినాయుడుపాలెం సామాజిక భవనం ప్రాంగణంలో బిజేపి నేత ముసలయ్య ఆద్వర్యంలో మెగా రక్తదాన శిబిరం,ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు, డిసిసిబి చైర్మన్ కోన తాతారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజేపి జిల్లా కార్యవర్గం సభ్యులు కిలాని ముసలయ్య పుట్టినరోజు సందర్భంగా ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. వేసవి కాలంలో యువకులు ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని అన్నారు. వారికి సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. పరిసర ప్రాంతాల ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి ,బిజేపి నాయకులు గూటూరు శంకరరావు,సోంబాబు,యువశ్రీ,జగదీష్,నాగేశ్వరరావు, వరలక్ష్మి,అనిత,భువనేశ్వరి,జాగారపు శ్రీను,వినోద్ బాలు,సియ్యాద్రి అప్పలరాజు,టిడిపి నాయకులు పెంటారావు,మొల్లి పెంటిరాజు తదితరులు పాల్గొన్నారు.

# వెలుచూరి సమీపంలో గుర్తుతెలియని మృతదేహం

**రాంబిల్లి జూన్ 2 మనసులో మాట**

రాంబిల్లి మండలంలోని వెలుచూరి గ్రామ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన స్థానికంగా కలకలం రేపింది.

సీఐ నరసింగరావు తెలిపిన వివరాల ప్రకారం, గ్రామ తోటలలో మృతదేహం ఉన్నట్లు సమాచారం అందడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడి వివరాలు ఇంకా తెలియరాలేదని తెలిపారు.



# రసవత్తరంగా ఎన్ ఈ ఆర్ ఎలైట్ కప్ టోర్నమెంట్

- **లావేరు తో సిగడాం ఢీ**

**ఎచ్చర్ల, జూన్ 2 (మనసులో మాట):**

ఉత్కంఠభరితంగా సాగిన తొలి మ్యాచ్‌లో లావేరు జట్టు అద్భుతమైన ఆటతీరుతో విజయం సాధించింది.

లావేరు - 12 ఓవర్లలో 124 పరుగులు
జి. సిగడాం - 12 ఓవర్లలో 97 పరుగులు
28 పరుగుల తేడాతో లావేరు జట్టు ఘన విజయం సాధించి తదుపరి దశకు అర్హత సాధించింది.



విజేత జట్టుకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# ఆదివాసీ చట్టాలను నిర్వీర్యం చేయమంటున్న జిల్లా ఉన్నతాధికారులు
## : భారత్ ఆదివాసీ పార్టీ

**కొయ్యూరు, జూన్ 2 (మనసులో మాట):**

ఐదో షెడ్యూల్డ్, భూ బదలాయింపు నిషేధ చట్టాలైన 1917, 1/59, 1/70లను నిర్వీర్యం చేసేలా జిల్లా ఉన్నతాధికారులు వ్యవహరిస్తున్నారని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మొట్టడం రాజబాబు తీవ్ర ఆరోపణలు చేశారు. మండల స్థాయిలోని తహశీల్దార్, ఉప తహశీల్దార్‌లపై ఉన్నతాధికారులు మౌఖిక ఆదేశాలు జారీ చేస్తూ ఒత్తిడి తీసుకువస్తున్నారని ఆయన పేర్కొన్నారు.కొయ్యూరు మండలంలోని ఆడాకుల, ఆర్.కొత్తూరు గ్రామాలు సంపూర్ణంగా ఐదో షెడ్యూల్డ్ భూభాగంలో ఉన్న ఏజెన్సీ గ్రామాలు. అయితే, ఆయా గ్రామాల్లో నివాసం ఉంటున్న గిరిజనేతరులు తాము సాగు చేసుకుంటున్న భూములను వెబ్ ల్యాండ్‌లో నమోదు చేసి, పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని గత కొంతకాలంగా కోరుతున్నారు. ఈ నేపథ్యంలో రాజబాబు మాట్లాడుతూ,




ఐదో షెడ్యూల్డ్ భూభాగంలో ఆదివాసీలకు తప్ప ఇతరులకు ఎటువంటి హక్కులు లేవని స్పష్టం చేశారు. ఆఖరికి మైదాన ప్రాంత గిరిజనులకు సైతం ఈ ఏజెన్సీ ప్రాంతాల్లో భూమిపై హక్కులు ఉండవని గుర్తుచేశారు.

ఉమ్మడి విశాఖపట్నం జిల్లా నుండి కొత్తగా ఏర్పడిన అల్లూరి సీతారామరాజు జిల్లాకు కలెక్టర్లు మారినప్పుడల్లా, కొత్త కలెక్టర్ వద్దకు వెళ్లి గిరిజనేతరులు పట్టాల కోసం దరఖాస్తు చేసుకోవడం పరిపాటిగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసీ చొరవ తీసుకుని, ఇది ఐదో షెడ్యూల్డ్ ప్రాంతమని, ఇక్కడ గిరిజనేతరులకు భూమిపై హక్కుల్లేవని వివరించడంతో అప్పటి కలెక్టర్లు వెనక్కి తగ్గారని గుర్తుచేశారు. గతంలో పని చేసిన మాజీ కలెక్టర్ దినేష్ కుమార్‌కు కూడా చట్టాల గురించి పూర్తిగా వివరించామని, దాంతో ఆయన కూడా నిబంధనల ప్రకారం వెనక్కి తగ్గారని తెలిపారు. ఈ భూ అక్రమాల ప్రక్రియ వల్ల ముందుగా మండల స్థాయి అధికారులే ఇరుక్కునే ప్రమాదం ఉందని ఆయన స్పష్టం చేశారు.

# సీఎం సహాయనిది పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా

- **చెక్కును అందజేస్తున్న కూటమి నాయకుడు ఆడారి జనార్దన్ రావు**

**మునగపాక, జూన్ 2, మనసులో మాట**

ముఖ్యమంత్రి సహాయ నిధి కింద, మూలపేట పంచాయతీలో ఎలమంచిలి శాసనసభ్యులు, సుందరపు విజయ్ కుమార్ ,సిఫార్సు మేరకు, ఆళ్ల రాజు కుటుంబానికి ,వైద్య ఖర్చులు, నిమిత్తం. 43,000, వేల రూపాయలు చెక్కును, కూటమి నాయకులు, ఆడారి జనార్ధన రావు ,(మండల టిడిపి మాజీ ఉపాధ్యక్షుడు )(జెకె బ్రదర్స్ ),చేతుల మీదుగా, ఎలమంచిలి ఆర్ అండ్ బి , ఎమ్మెల్యే కార్యాలయం దగ్గర, ఇవ్వడం జరిగింది. రాజు కుటుంబం మొత్తం, కూటమి ప్రభుత్వం, ఎంతో మాకు మేలు చేసిందని హర్షం వ్యక్తం చేశారు.




# వైస్సార్ కాంగ్రెస్ అధ్యక్షులు కే కే రాజు కు సన్మానం



**గాజువాక (మనసులోమాట )జూన్ 2**

వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ 87 వార్డు అధ్యక్షులు బొడ్డ గోవింద్ ఆధ్వర్యంలో విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు కె కె రాజుని ఇటీవలే నూతనంగా నియమించిన వార్డు మరియు జిల్లా కమిటి సభ్యులతో మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానం చేసారు.ఈ కార్యక్రమంలో ముద్దపు దామోదరరావు, ప్రగడ శ్రీనివాసరావు, మూర్తి, బాబ్జి తదితరులు పాల్గొన్నారు

# జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో సుదీక్ష విద్యార్థుల ప్రతిభ

**గాజువాక (మనసులోమాట )జూన్ 2**

ఆల్ ఇండియా జెఈఈ అడ్వాన్సడ్ లో కూర్మన్నపాలెం సుదీక్ష విద్యార్థిని, విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు.

కళాశాల ఫౌండర్ అండ్ చైర్మన్ అప్పలనాయుడు చేతుల మీదగా ప్రతిభ సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు జ్ఞాపకలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్ ఇండియా జెఈఈ అడ్వాన్సడ్ లో సుదీక్ష విద్యార్థి శామ్యూల్ మన్నారెడ్డి 249 ర్యాంక్ సాధించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.జ్యోతి స్వరూప్ నాయక్ 1421 ర్యాంక్,అలాగే 10 మందికి పైగా




విద్యార్థులు ర్యాంకులు సాధించి సుదీక్ష సత్తా చాటారని అన్నారు. కూర్మన్నపాలెం ప్రాంతం తో పాటు చుట్టు పక్కల ఉన్న అన్ని ప్రాంతాల నుంచి సుదీక్షలో చేర్పించి అండగా నిలబడిన ప్రతి ఒక్క తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం తల్లిదండ్రులు మాట్లాడుతూ మా పిల్లలకు అద్భుతమైన ర్యాంకులు వచ్చేలాగా కృషి చేసిన సుదీక్ష యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుధారాణి, ఏజీఎం రామశంకర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం..
సంచలన తెలుగు దిన పత్రిక

# నిరుద్యోగులను దగా చేసిన వైసీపీకి డీఎస్సీపై మాట్లాడే అర్హత లేదు

నిరుద్యోగులను దగా చేసిన వైసీపీకి డీఎస్సీ పై మాట్లాడే అర్హత లేదు

- **ఐదేళ్లలో ఒక్క ఉపాధ్యాయ పోస్టు భర్తీ లేదు**
- **డీఎస్సీ లేని ప్రభుత్వంగా జగన్ చెత్త రికార్డ్**
- **డీఎస్సీ అంటే చంద్రబాబు... చంద్రబాబు అంటే డీఎస్సీ**
- **నిరుద్యోగులను దగా చేసిన ఘనత వైసీపీదే**
- **వైసీపీ ప్రభుత్వంలో గ్రూప్ 1 పరీక్షల నిర్వహణ అట్టర్ ఫ్లాప్**

**విజయనగరం (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, జూన్ 2 :**



ఐదేళ్ల వైసీపీ పాలనలో లక్షలాది నిరుద్యోగులను దగా చేసిన జగన్‌కు, వైసీపీ నేతలకు డీఎస్సీ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే చెప్పిన టైంకు 16 వేల పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వేసి... పారదర్శకంగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసిందన్నారు. పని పాటాలేని వైసీపీ నేతలు నియామకాలు పూర్తయిన ఆరేడు నెలలకు డీఎస్సీలో అక్రమాలు అంటూ విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సమైక్య రాష్ట్రం నుంచి ఎందరో ముఖ్యమంత్రులు పాలించినా ఒక్క ఉపాధ్యాయ పోస్టు కూడా భర్తీ చేయని ముఖ్యమంత్రిగా చెత్త రికార్డును వైఎస్. జగన్మోహన్ రెడ్డి సొంతం చేసుకున్నారని కొండపల్లి విమర్శించారు. నిరుద్యోగులను ఐదేళ్లుగా మాయ మాటలతో వంచించి మోసం చేసిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. చంద్రబాబు అంటేనే డీఎస్సీలు, ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి పెట్టింది పేరని మంత్రి కొండపల్లి ప్రశంసించారు. 9 డీఎస్సీలతో 2 లక్షలకు పైగా ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేసిన రికార్డు చంద్రబాబుకే సొంతమన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా 1996 1998 2000 2001 2002 2003 సంవత్సరాలలో 6 డీఎస్సీలు, రాష్ట్ర విభజన తర్వాత 2014 2018 లో రెండు డీఎస్సీలు నిర్వహిస్తే... గత 2024 ఎన్నికలకు ముందు 6 వేల అరకొరా పోస్టులతో నోటిఫికేషన్ రిలీజ్ చేసిన జగన్ చేతులు దులుపుకున్న విషయం వైసీపీ నేతలకు తెలియదా ? అని కొండపల్లి ప్రశ్నించారు.

# మాజీ సర్పంచ్ తెంటు రామారావు మృతికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు

**బొబ్బిలి, జూన్ 2,(మనసులో మాట)**



బాడంగి మండలం తెంటువలస గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తెంటు రామారావు గత కొద్ది నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ (మంగళవారం) ఉదయం తుదిశ్వాస విడిచారు.ఈ విషయం తెలుసుకున్న బొబ్బిలి మాజీ శాసనసభ్యులు శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు మంగళవారం సాయంత్రం తెంటువలస గ్రామానికి చేరుకున్నారు. రామారావు భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారిని ఓదార్చారు. గ్రామం ఒక మంచి నాయకుడిని కోల్పోయిందని ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శంబంగి వారితో పాటు బాడంగి మండల పార్టీ అధ్యక్షులు యమల శివ ప్రసాద్, బాడంగి జడ్పీటీసీ పెద్దింటి రామారావు,బొబ్బిలి నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ బేతనపల్లి శంకర్ రావు,ఎంపీపీ ప్రతినిధి తెంటు మధుసూదన్ రావు,జిల్లా పార్టీ మెంబర్ ఆవు సత్యనారాయణ,తోట రాజశేఖర్ మరియు ఇతర ముఖ్య నాయకులు, స్థానిక పార్టీ కార్యకర్తలు మరియు గ్రామస్తులు, పెద్దలు పాల్గొన్నారు.

# జనగణన ప్రక్రియను పక్కాగా నిర్వహించాలి...

- **పట్టుచెన్నూరు, పగులుచెన్నూరు గ్రామాల్లో జిల్లా ఇన్‌ఛార్జ్, తహశీల్దార్ పర్యటన....**

**సాలూరు జూన్2మనసులో మాట:-**




మండల పరిధిలోని గిరి శిఖర ప్రాంతాల్లో సాగుతున్న జనగణన ఎన్యూమరేషన్ ప్రక్రియను మంగళవారం నాడు జిల్లా సెన్సస్ ఇన్‌ఛార్జ్ కేశవరావు, తహశీల్దార్‌తో కలిసి పట్టుచెన్నూరు, పగులుచెన్నూరు, కోటియ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో జరుగుతున్న ఇళ్ల గణన, నమోదు ప్రక్రియను వారు స్వయంగా పరిశీలించి, ఎన్యూమరేటర్లకు పలు సూచనలు చేశారు. ఏ ఒక్క ఇల్లుగానీ, వ్యక్తి గానీ నమోదు కాకుండా విడిపోకూడదని, వివరాల నమోదులో పూర్తి పారదర్శకత వహించాలని జిల్లా ఇన్‌ఛార్జ్ కేశవరావు స్పష్టం చేశారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని, గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, సెన్సస్ ఎన్యూమరేటర్లు, స్థానిక గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంవీపీ కాలనీ రైతుబజార్లో డ్రా ద్వారా పారదర్శకంగా స్టాల్స్ కేటాయింపు



**విశాఖ ఎంవీపీ కాలని, జూన్ 2, మనసులో మాట.**

నగరంలోని ఎంవిపి కాలని రైతు బజార్లో ఉన్న రైతులకి వారం వారం డ్రా పద్ధతి ద్వారా స్టాల్స్ కేటాయించే కార్యక్రమంలో భాగంగా మంగళవారం వ్యవసాయ, వాణిజ్య, మార్కెటింగ్ ఉపసంచాలుకులు శ్రీనివాస కిరణ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నగరంలోని రైతు బజార్లలో ప్రతి వారం డ్రా తీసి రైతులకు స్టాల్స్ కేటాయిస్తున్నా మన్నారు. ఎంవిపి రైతు బజార్లో ఉదయం వచ్చే రైతులు 65 మందికి స్టాల్స్, సాయంత్రం వచ్చే రైతులు 50 మందికి స్టాల్స్ డ్రా తీసి ఆయా షాపులను వారికి కేటాయించారు. ఈ డ్రాలో ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా రైతులందరి సమక్షంలోనే తీయటం జరిగింది. ఇక నుండి రైతుబజార్లో ఉన్న అన్ని స్టాల్స్ కి ఇదే డ్రా పద్ధతి ద్వారా స్టాల్స్ కేటాయిస్తా మన్నారు. రైతు బజార్లలోని డ్వాక్రా, ఫ్రూట్స్, లెమన్, కొబ్బరికాయలు, పువ్వులు, ఆకు కూరలు వంటి స్టాల్స్ కి కూడా వారం వారం డ్రా పద్ధతి ద్వారా స్టాల్స్ కేటాయిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బజార్ ఎస్టేట్ అధికారి కె.వరహాలు, సహాయకుడు కనక రాజు, దేముడు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పీజీఆర్స్ ఫిర్యాదుపై రభస.. విచారణలో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం



**చీపురుపల్లి, జూన్ 2 ( మనసులో మాట):**

చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలోని జడ్పీటీసీ, ఎంపీపీ కార్యాలయాల్లో ప్రైవేట్ వ్యక్తులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని జనసేన నాయకులు చేసిన పీజీఆర్స్ ఫిర్యాదుపై జిల్లా పరిషత్ సీఈవో నాగలక్ష్మి మంగళవారం విచారణ నిర్వహించారు. ఎంపీడీవో ఐ. సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ విచారణ సందర్భంగా జనసేన నాయకులు, జడ్పీటీసీ ప్రతినిధుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. తమపై ఆధారాలు లేని తప్పుడు ఫిర్యాదులు చేశారని వైఎస్సార్‌సీపీ శ్రేణులు జనసేన నాయకులను నిలదీయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఇరు వర్గాలు పరస్పరం ఆరోపణలు చేసుకోవడంతో కొంతసేపు ఉద్విగ్న వాతావరణం నెలకొంది.

అయితే ఎంపీడీవో సురేష్ జోక్యం చేసుకుని ఇరు వర్గాలను శాంతింపజేసి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. అనంతరం జిల్లా పరిషత్ సీఈవో సమక్షంలో ఫిర్యాదుకు సంబంధించి నిర్వహించిన విచారణపై తాను సంతృప్తి చెందుతున్నట్లు జనసేన నాయకుడు లిఖితపూర్వకంగా తెలియజేయడంతో వివాదం సద్దుమణిగింది.

# టీడీపీలో ముదురుతున్న వలసల వివాదం!

- మహానాడు తీర్మానాలను తుంగలో తొక్కారంటూ మండల తెలుగు యువత అధ్యక్షుడు శ్యామ్ కుమార్ ఆవేదన



**అనంతగిరి జూన్ 2 (మనసులో మాట ):**

అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీలో వలస నాయకుల ప్రాధాన్యతపై అంతర్గత అసంతృప్తి మరింత ముదిరింది. కష్టకాలంలో పార్టీని నమ్ముకుని అంకితభావంతో పనిచేసిన సీనియర్ కార్యకర్తలు, యువత ప్రస్తుతం పార్టీ కార్యకలాపాలకు దూరమయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయని మండల తెలుగు యువత అధ్యక్షుడు దుంబరి శ్యామ్ కుమార్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఇతర పార్టీల నుంచి వచ్చిన వలస నాయకులకు తెలుగుదేశం పార్టీలో ఎలాంటి పదవులు ఇవ్వకూడదని, పార్టీ కార్యక్రమాల్లో ప్రాధాన్యత కల్పించకూడదని మహానాడు వేదికగా యువ నాయకుడు నారా లోకేశ్ స్పష్టమైన తీర్మానం చేశారని శ్యామ్ కుమార్ గుర్తుచేశారు. కానీ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనంతగిరి మండలంలో చోటుచేసుకుంటున్న కొన్ని ఏకపక్ష పరిణామాలు.. క్షేత్ర స్థాయిలోని నిజమైన కార్యకర్తల్లో తీవ్ర అసంతృప్తిని పెంచుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

**వైసీపీ వలసదారులకే అగ్రతాంబూలమా?:**

రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇతర పార్టీలకు చెందిన కొందరు నాయకులు స్వప్రయోజనాల కోసమే పార్టీలో చేరుతున్నారని శ్యామ్ కుమార్ విమర్శించారు. అలాంటి వలసవాదులకే స్థానికంగా అధిక ప్రాధాన్యత లభిస్తోందని మండిపడ్డారు. ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలను పక్కనపెట్టి, ఇటీవల వైసీపీ నుంచి చేరిన వలస నాయకులకే పదవులు, అవకాశాలు కల్పించడం వల్ల అసలు కార్యకర్తల్లో తీవ్ర నిరాశ నెలకొంటోందని చెప్పారు.

**సమావేశాల్లో సీనియర్లకు దక్కని గుర్తింపు:**

మండల స్థాయిలో నిర్వహించే పార్టీ కార్యక్రమాల్లో కూడా ఇదే వివక్ష కనిపిస్తోందని శ్యామ్ కుమార్ ఆరోపించారు. అధికారిక వేడుకలు, సమావేశాల నిర్వహణలో సీనియర్ నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు లేకుండా.. కొత్తగా చేరిన నాయకులే ముందుండేలా పరిస్థితులు సృష్టిస్తున్నారని అన్నారు. దీంతో దశాబ్దాలుగా పార్టీ కోసం పనిచేసిన వారు మనస్తాపానికి గురై కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్ఠానం దృష్టి సారించి, సీనియర్ కార్యకర్తలు, కొత్తగా చేరిన నాయకుల మధ్య సమన్వయం సాధించే చర్యలు తీసుకోవాలని పలువురు పార్టీ శ్రేణులు కోరుతున్నాయి.

# ట్రాఫిక్ పోలీసులకు సమ్మర్ కిట్స్ పంపిణీ



**పాలకొండ, మే2,మనసులో మాట:**

వేసవి కాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఎండల్లో ప్రజల రక్షణ కొరకు విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసుల ఆరోగ్యం, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వారి సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ట్రాఫిక్ పోలీసు సిబ్బంది సంక్షేమానికి అందించిన ప్రత్యేక నిధులతో కొనుగోలు చేసిన హ్యాట్స్, చలవ కళ్ళద్దాలు,మాస్కలు,ఓ. ఆర్. ఎస్ ప్యాకెట్స్ వాటర్ బాటిల్ తో కూడిన సమ్మర్ కిట్స్ ను జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు పాలకొండ పట్టణంలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పాలకొండ ఎస్సై వెంకన్న సమ్మర్ కిట్స్ ని అందజేసారు.వీటిని ట్రాఫిక్ కంట్రోల్ సమయం లో ఎండ తీవ్రత నుండి రక్షణ పొందాలని సూచించారు.

# గిరిజనుల నిర్మాణాలకు అడ్డంకులు

- గిరిజనేతరుల అక్రమ నిర్మాణాలపై ఎందుకు చర్యలు లేవు?
- గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర
- గిరిజనులు అంటే అధికారులకు చిన్న చుపు ఎందుకు?



**హుకుంపేట జూన్ 02 మనసులో మాట**

గిరిజనులు తమ హక్కుల భూముల్లో నిర్మాణాలు చేపడితే చట్టవిరుద్ధమని చెప్పి అడ్డుకోవడం, అదే సమయంలో గిరిజనేతరులు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం 1/70 చట్టం ఉల్లంఘనకు నిదర్శనమని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర విమర్శించారు.

హుకుంపేట మండలంలో సర్వహక్కులు కలిగిన ఆదివాసి కంబ శ్రీను స్వయం ఉపాధి కోసం నిర్మించుకుంటున్న భవనాన్ని నిలిపివేయాలని రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. మండల కార్యదర్శి టి. కృష్ణారావు, నాయకులు వి. లక్ష్మణరావుతో కలిసి స్థలాన్ని మంగళవారం పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడాతు జిల్లా వ్యాప్తంగా గిరిజనేతరులు పెద్దఎత్తున అక్రమ నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ వాటిని అడ్డుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, కానీ గిరిజనులు తమ హక్కుల భూముల్లో నిర్మాణాలు చేపడితే మాత్రం వెంటనే చర్యలకు దిగుతున్నారని ఆరోపించారు.

షేక్ వహీద్, లంకా శ్రీను, భాస్కర్, కాకినాడ విజయ మొదమాంబ చేపడుతున్న నిర్మాణాలపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కంబ శ్రీనుకు ప్రభుత్వం కేటాయించిన 3.5 సెంట్ల స్థలంలో కాకినాడ విజయ మొదమాంబ 2.5 సెంట్లు ఆక్రమించుకుందని పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించలేదన్నారు. ఇప్పటికే విజయ మొదమాంబ సర్వే నంబర్లు 43, 75(1), 75(2), 37లలో గణనీయమైన భూములను ఆక్రమించి భవనాలు నిర్మించుకున్నారని, దీనిపై గిరిజన సంఘం అనేకసార్లు ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోలేదని తెలిపారు. అక్రమ నిర్మాణాలకు కొందరు అధికారులు పరోక్షంగా సహకరిస్తున్నారనే అనుమానాలు వ్యక్తం చేశారు.

# మత్తు పదార్థాల నియంత్రణకు ఈగల్ సెల్ ప్రత్యేక నిఘా

**పార్వతీపురం మనసులో మాట , జూన్ 02 :**



జిల్లాలో మత్తు పదార్థాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపేందుకు ఈగల్ సెల్ ఆధ్వర్యంలో రైళ్లలో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఐజీపీ ఆకే రవి కృష్ణ, ఐపీఎస్, ఈగల్ ఎస్పీ (ఆపరేషన్స్) ఎం. మహేశ్వర్ రాజు, ఐపీఎస్, ఈగల్ ఎస్పీ (అడ్మిన్) కె. నాగేష్ బాబు ఆదేశాల మేరకు సోమవారం సంయుక్త తనిఖీలు నిర్వహించారు.

రైలు నంబర్ 17244 రాయగడ-గుంటూరు ఎక్స్‌ప్రెస్‌లో సీతానగరం ఎస్ఐ, సీసీఎస్ సిబ్బంది, జీఆర్పీ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ బృందం కలిసి పార్వతీపురం రైల్వే స్టేషన్ నుంచి గజపతినగరం రైల్వే స్టేషన్ వరకు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ప్రయాణికుల సామగ్రి, రైలు బోగీలను పరిశీలించినప్పటికీ ఎటువంటి మత్తు పదార్థాలు గుర్తించబడలేదని అధికారులు తెలిపారు.

జిల్లాలో మత్తు పదార్థాల అక్రమ రవాణా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు రైళ్లు, బస్సులు, ఇతర ప్రజా రవాణా మార్గాల్లో ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఈగల్ సెల్ అధికారులు వెల్లడించారు.

# 3న సామ్ పిస్టన్ పరిశ్రమ-2 వద్ద 48 గంటల ధర్నా

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి తేజేశ్వరరావు

**ఎచ్చర్ల జూన్ 2 (మనసులో మాట)**



శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల నియోజకవర్గం,రణస్థలం మండలం వరిసాం శ్యాంక్రగ్ పిస్టన్స్ అండ్ రింగ్స్ ప్లాంట్ 2 యూనియన్ ముఖ్య నాయకులు 7గురిని యాజమాన్యం అక్రమంగా చేసిన డిస్మిస్‌లను రద్దు చేసి వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. 30 సంవత్సరాల సర్వీసు పూర్తయిందనే పేరుతో అక్రమంగా తొలగించిన కార్మికులందరినీ వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. జేసిఎల్ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని, వేతన ఒప్పందం చేయాలని, పెండింగ్ సమస్యల పరిష్కారానికై జూన్ 3వ తేదీన వరిసాం పరిశ్రమ వద్ద ఉదయం 10 గంటలకు కార్మికుల కుటుంబాలతో 48 గంటల ధర్నా నిర్వహిస్తున్నామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి తేజశ్వరరావు పత్రికాముఖంగా తెలిపారు. కార్మిక ప్రజా సంఘాల నాయకులు హాజరై కార్మికుల పోరాటానికి మద్దతు తెలియ చేస్తున్నట్లు ఆయన అన్నారు.

మనసులో మాట

# విధులు బహిష్కరించిన పంచాయతీ కార్మికులు

- పెండింగ్ లో ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్



**గజపతినగరం జూన్ 2 తేదీ మనసులో మాట:-**

మండలంలో పురిటి పెంట మేజర్ పంచాయతీలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు 4 నెలల బకాయి జీతాలు చెల్లించాలని మంగళవారం నుండి విధులు బహిష్కరిస్తున్నామని కార్మికులు తెలిపారు. ఈ మేరకు పలువురు యూనియన్ నాయకులు మాట్లాడుతూ... ఫిబ్రవరి, మార్చ్, ఏప్రిల్, మే నెల జీతాలు ఇవ్వలేదు. నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వకపోతే కుటుంబాన్ని ఏ విధంగా పోషించాలి, డ్వాక్రా ,కరెంట్ బిల్లు విద్య ,వైద్యం కి కనీస అవసరాలకు కూడా అప్పులు చేయలేక చాలా ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. అనేకమార్లు పంచాయతీ కార్యదర్శి గారితో చర్చలు జరిపిన ఫలితం లేదు. 15 ఫైనాన్స్ డబ్బులు వారం రోజుల క్రితం డ్రా చేసి పదివేలు చొప్పున మాత్రం అడ్వాన్స్ ఇచ్చారు మిగిలిన బకాయి జీతాలు చెల్లించాలని అడుగుతుంటే ఆ బిల్లు పెట్టడానికి దానికి ఒక టైం ఉంది దాని ప్రకారం మాత్రమే పెట్ట గలుగుతాము అని నెల నెలచెప్పుకోస్తున్నారు. కావున అనివార్య పరిస్థితిలో నేటి నుండి పనులు బంద్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికుల సంఘం నాయకులు జి.కృష్ణ, భాస్కరరావు, గోవిందా, వంశీ, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంపై శ్వేతపత్రం విడుదల చేయాలి

**:మువ్వల శ్రీనివాసరావు**



**బొబ్బిలి, జూన్ 2,(మనసులో మాట)**

రాష్ట్ర విభజన జరిగి 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 అమలుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర శ్వేత పత్రం విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జిల్లా అధికార ప్రతినిధి మువ్వల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గత 12 ఏళ్లుగా అధ్యక్షులు సోనియాగాంధీ సూచనలు మేరకు ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ గారు ఆంధ్రప్రదేశ్కు ప్రత్యేక హోదా తో పాటు పలు అభివృద్ధి హామీలు ప్రకటించారని గుర్తు చేశారు. హామీలు అమలులో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ప్రత్యేక హోదా, పోలవరం జాతీయ ప్రాజెక్టు, పారిశ్రామిక కారిడార్లు, రైల్వే మౌలిక సదుపాయాలు, ఓడరేవులు, కేంద్ర విద్యాసంస్థలు, ఉపాధి కల్పన ప్రాజెక్టులు వంటి కీలకమైన అంశాలలో ఆశించినంత పురోగతి కనిపించలేదని మువ్వల అన్నారు. విభజనతో రాజధాని, ప్రధాన ఆదాయ వనరులను కోల్పోయిన ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా అత్యంత అవసరమని కానీ ఇప్పటివరకు అమలకు నోచుకోలేదని మువ్వల అన్నారు. తెలుగుదేశం పార్టీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజకీయాలకే ప్రాధాన్యత ఇచ్చారని కేంద్రంపై ఒత్తిడి తేవడంలో విఫలం అయ్యారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం కేవలం రాజకీయ హామీల పత్రం కాదని భారత పార్లమెంట్ ఆమోదించిన చట్టబద్ధమైన హక్కుల పత్రిక అని మువ్వల అన్నారు. చట్టంలోని ప్రతి అంశం అమలుపై సమగ్ర సమీక్ష నిర్వహించి ఇప్పటివరకు జరిగిన పురోగతి పెండింగ్ అంశాలపై ప్రజలకు స్పష్టత ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే శ్వేత పత్రం విడుదల చేయాలని మువ్వల డిమాండ్ చేశారు.

# ఎండల తీవ్రత నేపథ్యంలో మజ్జిగ ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ



**చీపురుపల్లి, జూన్ 2 (మనసులో మాట ):**

వేసవి ఎండలు తీవ్రరూపం దాల్చిన నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చడంతో పాటు ఆరోగ్య పరిరక్షణకు దోహదపడే ఉద్దేశంతో మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

మంగళవారం చీపురుపల్లి బస్టాండ్, దేవాలయాల పరిసర ప్రాంతాల్లో రిక్షా కార్మికులు, చిరు వ్యాపారులు, ప్రయాణికులు, భిక్షాటన చేసేవారు, అలాగే ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మజ్జిగ బాటిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బి.వి. గోవిందరాజులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎండల ప్రభావం నుంచి ప్రజలు రక్షించుకోవడానికి తగినంత నీరు, ద్రవ పదార్థాలు తీసుకోవాలని నిర్వాహకులు సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ పల్లా వెంకయ్య, ఎం. కృష్ణమూర్తి, పనస రవి, వైకుంఠరావు, బి.వి. గోవిందరాజులు తదితరులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చీపురుపల్లిలో రాజాం వాసి మృతి



**చీపురుపల్లి, జూన్ 2 (మంచి మాట ):**


చీపురుపల్లి పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న వ్యాపార సముదాయాల వద్ద సోమవారం రాజాం వాసి మృతిచెందిన ఘటన చోటుచేసుకుంది. మృతుడు రాజాం మల్లికార్జున కాలనీకి చెందిన అలజంగి రమేష్ (42)గా గుర్తించారు.

చీపురుపల్లి పోలీసుల వివరాల మేరకు, రమేష్ జియ్యమ్మవలస మండల పరిషత్ కార్యాలయంలో సబార్డినేట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. కొంతకాలంగా మతిస్థిమితం సరిగా లేకపోవడంతో చీపురుపల్లి పట్టణంలో సంచరిస్తూ తిరుగుతున్నట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి, అవసరమైన ప్రక్రియలు పూర్తి చేసిన తర్వాత మృతదేహాన్ని వారికి అప్పగించినట్లు తెలిపారు.

ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. మృతుడి మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు.

# ఎం.వి.ఆర్ దాతృత్వంతో పేదలకు దైవదర్శనాలు...

- పేద భక్తుల కోసం ఉచిత బస్సు సౌకర్యం....
- ఎం.వి.ఆర్ ను అభినందించిన తుమ్మపాల ప్రజలు..




**అనకాపల్లి రూరల్ జూన్ 2 (మనసులో మాట):**

ప్రముఖ సంఘ సేవకులు పారిశ్రామికవేత్త బిజెపి రాష్ట్ర నాయకులు ముత్యాల వెంకటేశ్వరరావు ఆధ్యాత్మిక సేవలతో భక్తులకు దైవ దర్శన భాగ్యం కలుగుతుందని తుమ్మపాల మహిళలుకొనియాడారు.అనకాపల్లి నియోజకవర్గం, అనకాపల్లి మండలం, తుమ్మపాల గ్రామం (సంతబయలు) హిందూ సంస్కృతి, సాంప్రదాయం కోసం ముత్యాల వెంకటేశ్వరరావు చేసే ఆధ్యాత్మిక కార్యక్రమాల గురించి శారద గృహ నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘంలో 16 పంచాయతీల మహిళా సంఘాల మహిళా అధ్యక్షులకు అనకాపల్లి చారిటబుల్ ట్రస్ట్ ఇంచార్జ్ గైపూరి రాజు వివరించారు. .ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కాండ్రేగుల సూర్యారావు,వెంకటరావు, తాతారావు, బండి రాధిక, స్థానికులు పాల్గొన్నారు.

మనసులోమాట KANCHARLA

# చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు పోస్టర్ ఆవిష్కరణ



**గాజువాక (మనసులోమాట )జూన్ 2**

రెండేళ్లుగా చంద్రబాబు దుర్మార్గ, రాక్షస, అరాచక పాలనపై వెన్నుపోటుకు రెండేళ్లు పోస్టర్ ను ఈరోజు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి గాజువాక నియోజకవర్గం కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, వార్డు అధ్యక్షులు, వార్డు పరిశీలకులు, జిల్లా కమిటీ సభ్యులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, వార్డు అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండలంలో ఈదురుగాలుల బీభత్సం స్తంభించిన ప్రజాజీవనం

**గజపతినగరం జూన్ 2 తేదీ (మనసులో మాట):-**



గజపతినగరం మండల వ్యాప్తంగా మంగళవారం మధ్యాహ్నం వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. తీవ్రమైన ఎండల నుంచి ఉపశమనం లభించినప్పటికీ, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురవడంతో మండల ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఒక్కసారిగా కురిసిన ఈ భారీ వర్షం ధాటికి ప్రజలు ఎక్కడికక్కడ స్తంభించిపోయారు. రోడ్లపై వాహనదారులు, ప్రయాణికులు సురక్షిత ప్రాంతాల్లో ఆశ్రయం పొందారు.గత మూడు వారాలుగా మండలంలో వాతావరణంలో అకస్మాత్తుగా మార్పులు చోటుచేసుకుంటున్నాయి. తరచూ ఇలాంటి భారీ ఈదురుగాలులు సంభవిస్తుండటంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలుగుతోంది.

# అక్రమ కొళాయి కనెక్షన్లను తొలగించాలి



**కోటవురట్ల (మనసులో మాట) జూన్2:**

బోడపాలెం, కొత్తూరు గ్రామాల్లో ప్రజలు తాగునీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై పలువురు ఎంపీడీవో చంద్రశేఖరకు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎంపీడీవో, గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం ఏఈ శ్రీనివాస్ మంగళవారం రెండు గ్రామాల్లో పర్యటించి పరిస్థితి పరిశీలించారు. పలువురు అక్రమ కొళాయి కలెక్షన్లు ఏర్పాటు చేసుకోవడం వల్ల ఈ సమస్య ఏర్పడిందని అధికారులు గుర్తించారు. అక్రమ కొళాయిలు ఏర్పాటు చేసుకున్న వారికి నోటీసులు జారీ చేయాలని ఎంపీడీవో గ్రామ కార్యదర్శి చంద్రకాంత్ పడాల్ ను ఆదేశించారు. అలాగే రెండు గ్రామాల్లో అదనంగా మంచినీటి ట్యాంకులు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తామన్నారు.

# 5 నుండి సముద్ర ఆహారఎగుమతులపై విశాఖలో నేషనల్ వర్క్‌షాప్





- **నోవోటెల్ హోటల్ వేదిక**
- **హాజరుకానున్న కేంద్ర, రాష్ట్ర మంత్రులు, వ్యాపార, పరిశోధనా సంస్థల ప్రతినిధులు**
- **సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేయాలంటూ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్**

**విశాఖసిటీ..జూన్2(మనసులో మాట)**

భారత ప్రభుత్వం మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈనెల జూన్ 5, 6 లలో విశాఖపట్నం లోని నోవోటెల్ హోటల్‌లో నిర్వహించనున్న “నేషనల్ వర్క్‌షాప్ ఆన్ సీఫుడ్ ఎక్స్‌పోర్ట్స్” కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశించారు. ఈ మేరకు ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు. నోవాటెల్ వేదికగా జరిగే వర్క్‌షాప్‌కు కేంద్ర మంత్రులు, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రతినిధులు, సముద్ర ఆహార ఎగుమతిదారులు, ఎగుమతి ప్రోత్సాహక సంస్థలు, స్టార్టప్ సంస్థలు, ఐసీఏఆర్ మత్స్య పరిశోధనా సంస్థల ప్రతినిధులు తదితరులు హాజరుకానున్నారని పేర్కొన్నారు.

# వేసవిలో తాటి ముంజులకు మంచి గిరాకీ

**మునగపాక, జూన్ 2, మనసులో మాట**



వేసవి కాలం వచ్చిందంటే తాటి ముంజల కోసం జనం పోటీ పడతారు. వేసవి దాహార్తిని తీర్చేందుకు ఈ తాటి ముంజలు ఎంతగానో దోహదపడతాయని ప్రజలు నమ్మకంతో తాటి ముంజలు కొనుగోలుకు శ్రద్ధ చూపుతారు. మండల కేంద్రం మునగపాక లో గత నెల రోజులుగా తాటి ముంజలు వ్యాపారం చేసుకునే శెట్టిబలిజ కులస్తులు మంచి డబ్బు సంపాదిస్తున్నారు. డజను ముంజులు 60 రూపాయలు చొప్పున ప్రజలు విక్రయిస్తున్నారు. చిన్నపిల్లలకు తాటు ముంజలంతే ఎంతో ఎంతో ఇష్టం. అరబ్బు పాలెం గ్రామం నుండి ఎక్కువమంది అనకాపల్లి, గవరపాలెం, మునగపాక, నాగులపల్లి గ్రామాలకు వెళ్లి తాటి ముంజులు అమ్మి జీవనోపాధి సాగిస్తున్నారు. ప్రతి వ్యాపారి రోజుకు 1000 రూపాయల వరకు సంపాదిస్తూ పొట్టకూటి కోసం పనిచేస్తున్నారు.

# పోస్టల్ పథకాలపై ఉపాధి హామీ వేతనదారులకు అవగాహన

**గజపతినగరం జూన్ 2 తేదీ (మనసులో మాట):-**



ఉపాధి హామీ వేతనదారులు పోస్టల్ పొదుపు మరియు బీమా పథకాలను వినియోగించుకోవాలని సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ ఉపేంద్ర అన్నారు.మంగళవారం మండలంలోని పాతబగ్గాం గ్రామంలో ఉపాధి హామీ వేతనదారులతో సమావేశం నిర్వహించారు.పనులు జరుగుతున్న ప్రదేశానికి వెళ్ళి పొదుపు పథకాలైన సుకన్య సమృద్ధి,మంత్లీ ఇన్కమ్ స్కీమ్ తదితర పథకాల గురించి వివరించారు.అదే విధంగా విజయనగరం డివిజన్ ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు ( IPPB) బ్రాంచ్ మేనేజర్ సతీష్ ప్రమాద బీమా పై మాట్లాడారు.పాముకాటు,విద్యుత్తు షాక్,అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు ఈ యొక్క బీమా చేసుకున్నవారి కుటుంబానికి ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లెంక పద్మావతి,మెయిల్ ఓవర్సీర్స్ ఈశ్వర రావు,సురేష్,స్థానిక బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ లీలాకృష్ణ,సిబ్బంది పాల్గొన్నారు..

# ప్రగతి సాధనలో యంగ్ ప్రొఫెషనల్స్ కీలక పాత్ర పోషించాలి

- జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్
- కేపీఐల మెరుగుదల, ఉత్తమ ఫలితాల సాధనకు ప్రత్యేక కృషి చేయాలి
- విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ సభ్యులు, అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష




**విశాఖసిటీ..జూన్2(మనసులో మాట)**

జిల్లాలో ప్రభుత్వ సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడం, ప్రజల సంతృప్తి స్థాయిని పెంపొందించడం, 202627 సంవత్సర లక్ష్యాల సాధనకు సమర్థవంతమైన కార్యాచరణ రూపొందించడంలో యంగ్ ప్రొఫెషనల్స్ కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ లో నియోజవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ యంగ్ ప్రొఫెషనల్స్, సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ వివిధ అంశాలపై సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా జిల్లాలో వివిధ శాఖల పని తీరును కీలక పనితీరు సూచికలు, ప్రజా అభిప్రాయ సర్వేలు, సేవల అందజేత ప్రమాణాల ఆధారంగా సమీక్షించారు. ప్రజలకు అందుతున్న సేవలపై నిరంతరం అభిప్రాయాలు సేకరించి, వాటి ఆధారంగా సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో అమలవుతున్న విజన్ యాక్షన్ ప్లాన్ కార్యక్రమాల పురోగతిని సమీక్షిస్తూ ఉపాధి కల్పన, ప్రజా సేవల విస్తరణ, ప్రత్యేక అధికారులతో సమన్వయం, అభివృద్ధి కార్యక్రమాల ఫలితాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (PGRS)ను మరింత సమర్థవంతంగా నిర్వహించి, ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యాలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా పరిష్కరించడం ద్వారా ప్రభుత్వంపై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించవచ్చని అన్నారు. పీ4 కార్యక్రమంలో భాగంగా సామాజిక బాధ్యత కార్యక్రమాల కింద బాధితులకు సహాయ సహకారాలు అందించడం, గ్రామీణ ప్రాంతాల్లో కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, సీపీవో శ్రీనివాసరావు, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి టి. గోవిందు, జిల్లాలోని ఏడు నియోజకవర్గాలకు చెందిన విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# సీఆర్టీల వేతనాలు చెల్లించాలి

**డుంబ్రిగుడ, జూన్ 02, మనసులో మాట: -**

పాడేరు ఐటీడీఏ పరిధి గిరిజన ఆశ్రమ, ప్రాథమిక పాఠశాలల్లో పని చేస్తున్న సీఆర్టీలకు బకాయి పడిన మార్చి, ఏప్రిల్ నెలల వేతనాలు చెల్లించాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలక్రిష్ణ డిమాండ్ చేశారు రెండు నెలల వేతనాలు చెల్లించకపోవడంతో సీఆర్టీలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇంటి అద్దెలు, ఈవీఎంలు, కుటుంబ పోషణకు కష్టతరంగా మారిందన్నారు. బయట వడ్డీలకు అప్పులు తీసుకుని కుటంబాలను నెట్టుకు రావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. పిల్లల చదువుకు ప్రైవేటు పాఠశాలలకు పుస్తకాలు తీసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నామన్నారు. పాఠశాలలు పునఃప్రారంభానికి ముందే రెవెన్యూవల్ చేయాలని ఆయన కోరారు. ఆ సంఘం నాయకులు రాంప్రసాద్, మహేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో గంజాయి పై ధ్రుష్టి పెట్టండి



**బొబ్బిలి, జూన్ 2,(మనసులో మాట)**

బాడంగి పోలీస్ స్టేషన్ లో మంగళవారం సచివాలయం మహిళా పోలీస్ లతో కొత్త గా వచ్చిన ఎస్. ఐ. సూర్య కుమారి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె వారితో మాట్లాడుతూ గ్రామాలలో గంజాయి అమ్మకాలు, వాడకం పైన యువత నడవడిక పై ధ్రుష్టి పెట్టాలని, అలాగే రానున్న లోకల్ బాడీ ఎలక్షన్ దృష్ట్యా అన్ని పార్టీ లతో నాయకులు తో సమనవ్య కలిగి ఉండాలని, ప్రతి ఒక్క మహిళా ల చరవాణి లో శక్తి యాప్ డౌన్లోడ్ చేంచాలని అని తెలిపారు. అనంతరం మేయన్ రోడ్డు పై వాహనాలు అపి సరియైన పత్రాలు లేని వారికీ, హెల్మెట్ లేనివారికి, చలానాలు కట్టించారు. అలాగే డ్రంక్ & డ్రైవ్ చేసి వాహనాలు నడప రాదని, హెల్మెట్ తప్పని సరిగా వాడాలని సూచించారు.

# పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమం....

## డాక్టర్ జగన్ మోహన్

**పార్వతీపురంమనసులో మాట,, జూన్ 2 :**

ఆర్.బిఎస్.కె జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు మంగళవారం తన పుట్టినరోజు సందర్భంగా అందుబాటులో ఉన్న అనాధలకు నిత్యావసర వస్తు రూపంలో చేసే దానం కొంతలో కొంత ఆదుకుంటుందని సదుద్దేశంతో పార్వతీపురం మునిసిపల్ రాయగడ రోడ్డు శివారున గల జట్టు ఆశ్రమంలో అనాధ పిల్లలకు రిఫండ్ ఆయిల్, కంది



పప్పు, మినప,శనగ పప్పులు, నిత్యావసర సరుకులు, బిస్కెట్లు అందజేశారు. వారితో కొద్ది సేపు మాట్లాడి అక్కడ పిల్లల ఆరోగ్య స్థితి గతుల తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం ఆనవాయితీగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అనాథలకు, పేదలకు సేవ చేయడం ఎంతో సంతృప్తి నిస్తుందన్నారు. అలాగే తన స్వగ్రామమైన సీతానగరం మండలం బూర్జ గ్రామంలో వృద్ధులకు గొడుగులను పంచిపెట్టారు. కార్యక్రమంలో జట్టు ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాకరవలసలో నీటి కష్టాలను తీర్చండి



**డుంబ్రిగుడ, జూన్ 02, మనసులో మాట:**

పోతంగి పంచాయతీ జాకరవలస గ్రామంలో తాగునీటి కష్టాలను తీర్చాలని వైకాపా మండల అధ్యక్షుడు పరాశురాం డిమాండ్ చేశారు. 30కుటుంబాలు ఉన్న ఆ గ్రామంలో చేతిపంపుపైనే ఆధారపడి తాగునీటి అవసరాలను తీర్చుకుంటున్నారని అన్నారు. వేసవి నేపథ్యంలో చేపతి పంపు ద్వారా అందుతున్న తాగునీరు అంతంత మాత్రంగా వస్తుండడంతో అవసరాలు తీరుడం లేదన్నారు. గత్యంతరం లేక గ్రామస్థులు పెదగెడ్డను ఆశ్రయించి కలుషిత నీటితో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన అధికారులు స్పందించి జాకరవలసలో తాగునీటి సౌకర్యం కల్పించి గిరిజనులను ఆదుకోవాలని ఆయన కోరారు. ఆ పార్టీ నాయకులు రాందాస్, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధికి టైలరింగ్ దోహదం

**డుంబ్రిగుడ, జూన్ 02, మనసులో మాట: -**

గిరిజన మహిళల స్వయం ఉపాధికి టైలరింగ్ శిక్షణ దోహద పడుతుందని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు దేవదాసు అన్నారు. సాగరలో వెలుగు ఆధ్వర్యాన టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు కుట్టు మిషన్తో ఇంటిల్లి పాదిలో ఆర్థిక స్వావలంభనకు ఎదిగేందుకు దోహద పడుతుందన్నారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన




మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తున్నాయన్నారు. వెలుగు, బ్యాంకు లింకేజీ రుణాల కల్పనతోపాటు ఆర్థికంగా ఎదిగేలా స్వయం ఉపాధి బాటలో పయనించేలా వృత్తి నైపుణ్యాలపై శిక్షణ ఇస్తూ వారి అర్థికాభివృద్ధికి బాటలు వేస్తోందని ఆయన పేర్కొన్నారు. శిక్షణ నిపుణులు, వెలుగు సిబ్బంది, గిరిజన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

KANCHARLA మనసులోమాట

# చెరువు పనులు తనిఖీకి వచ్చిన ఉపాధి హామీ సిబ్బంది



**పాలకొండ, జూన్ 2, మనసులో మాట:**

పాలకొండ మండలం వెలగవాడ పంచాయతీ పరిధిలో గల పిఆర్ రాజు పేటలో నరసింహ చెరువు పనులు నత్త నడకన సాగుతుందని, సకాలంలో దీనికి కేటాయించిన రూ 15 లక్షల నిధులు జలధార ద్వారా పని చేయించాలని అభ్యుదయ రైతు ఖండాపు ప్రసాదరావు పాలకొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కి తెలపగా ఎంపీడీఓ(ఇన్‌చార్జి), ఏపీఓ గౌరీనాద్, టెక్నికల్ అసిస్టెంట్ రామినాయుడు, పీల్డ్ అసిస్టెంట్ ఎస్. బుల్లి వచ్చి చెరువు పని చూసి సంతృప్తి చెందలేదు. దీనిపై అభ్యుదయ రైతు ఖండాపు ప్రసాదరావు వారితో 50 దినాలుగా వంద మంది ఉపాధి వేతనదారులు పని చేశారని, నిబంధనల ప్రకారం రోజుకు ఒక మనిషి చదరపు మీటరు పని చేయాలని నిబంధన ఉంది. కనీసం అరమీటరు చేసినా 2500 మీటర్లు ఉండాలని కేవలం వంద మీటర్లు కూడా పని చేయలేదు. ఏ బేసిక్‌పై మీరు వేతనాలు చెల్లించారని ప్రశ్నించగా గతంలో ఏదో పొరపాటు జరిగింది. ఈ లక్ష్మివారం నుంచి మేము దగ్గరుండి పని చేయిస్తామని ప్రసాదరావును ఒప్పించారు. వీరితో పాటు జలవనరుల శాఖ జేఈ కూడా వచ్చారు. మార్కింగ్ చేసి దగ్గరుండి పని చేయిస్తామని తెలపడంతో ప్రసాదరావు శాంతించారు.

# సమ్మర్ లో ఇవి పాటిస్తే.. మీరు సేఫ్


- **డా.యశ్వంత్ చెప్పిన చిట్కాలు**

**ఎచ్చెర్ల జూన్ 2 (మనసులో మాట):**

రణస్థలం మండల హెడ్ క్వార్టర్ లో ఉన్న సూర్య హాస్పిటల్ చిన్నపిల్లల వైద్య నిపుణులు తీవ్రమైన ఎండను నివారించండి: ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల మధ్య (లేదా మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల మధ్య) బయటకు వెళ్లవద్దు.

**నీటిని తీసుకునే వ్యూహం:**

ప్రతిరోజూ 34 లీటర్ల నీటిని త్రాగండి. కెఫిన్ ఉన్న పానీయాలకు బదులుగా నీరు, కొబ్బరి నీరు, మజ్జిగ లేదా నిమ్మ రసం వంటివి ఎంచుకోండి. దుస్తులు & రక్షణ: లేత రంగు, వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించండి మరియు టోపీ లేదా గొడుగుతో మీ తలను రక్షించుకోండి. వాహన భద్రత: పిల్లలను లేదా పెంపుడు జంతువులను పార్క్ చేసిన కారులో ఒక్క నిమిషం కూడా వదిలిపెట్టవద్దు. పిల్లలు మరియు కుటుంబ సంరక్షణ అధిక ప్రమాదం: పిల్లల శరీరం వేగంగా వేడెక్కి, నెమ్మదిగా చల్లబడుతుంది. కాబట్టి వారు వేడికి ఎక్కువగా గురవుతారు.




**నివారణ :**

రోజుకు రెండుసార్లు స్నానం చేయించండి. మరియు పిల్లలు తగినంత నీరు తాగేలా చూసుకోండి. లక్షణాలు : వడదెబ్బ సంకేతాలైన అధిక చెమట, అలసట, తల తిరగడం మరియు వికారం వంటి వాటిని గమనించండి. ఆరోగ్య హెచ్చరిక సంకేతాలు

**వడదెబ్బ :**

ఇది గందరగోళం, అధిక జ్వరం లేదా స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలతో కూడిన ఒక వైద్య అత్యవసర పరిస్థితి. సహాయం ఎప్పుడు కోరాలి: తల తిరగడం, తలనొప్పి లేదా తీవ్రమైన అలసటను నిర్లక్ష్యం చేయకూడదు.

# జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు

**విజయనగరం, జూన్ 2 (మనసులో మాట) :**



ప్రపంచ యోగా దినోత్సవం (జూన్ 21) సందర్భంగా జిల్లాలో కౌంట్‌డౌన్ కార్యక్రమాలు అధికారికంగా ప్రారంభమయ్యాయని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తెలిపారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ఎంతో ఉపయోగకరమని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను ఒక భాగంగా చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నెల 21న నిర్వహించనున్న ప్రపంచ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా వ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు, యోగా ప్రదర్శనలు, ప్రత్యేక శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు.

**ప్రకృతి ఒడిలో 'పర్యాటక యోగ'.. ప్రత్యేక ఆకర్షణ!**

జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో యోగా పట్ల ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా "పర్యాటక యోగ", ఉపాధి వేతనదారులతో మెగా యోగా ప్రదర్శన తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

ఇందులో భాగంగా:

జూన్ 10వ తేదీన: ఆధ్యాత్మిక కేంద్రం రామనారాయణం వద్ద 500 మందితో ప్రత్యేక యోగా ప్రదర్శన జరుగుతుంది.

జూన్ 12వ తేదీన: ఆహ్లాదకరమైన చింతపల్లి బీచ్ తీరాన సుమారు 500 మందితో యోగా ప్రదర్శనలు నిర్వహిస్తారు.

**కలెక్టర్ పిలుపు:**

"యోగాతో ఆరోగ్యం యోగాతో ఆనందం" అనే ఉద్దేశంతో ఈ వేడుకలను ప్లాన్ చేశాం. ప్రకృతి సోయగాల నడుమ నిర్వహించే ఈ పర్యాటక యోగా కార్యక్రమాల్లో జిల్లా ప్రజలు, యువత, పర్యాటకులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలి. యోగా ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ కోరారు.

# అరకు సమస్యలపై వైఎస్ జగన్‌తో ఎమ్మెల్యే మత్స్యలింగం చర్చలు

**అనంతగిరి,జూన్ 2 (మనసులో మాట ):**



అనంతగిరితాడేపల్లి: అల్లూరి సీతారామ రాజు జిల్లా అరకు నియోజకవర్గ శాసన సభ్యులు రేగం మత్స్యలింగం, అనంతగిరి మండలం వాలసి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ సెంబి సన్యాసిరావు మంగళవారం తాడేపల్లిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా అరకు నియోజకవర్గంలోని పలు ప్రజా సమస్యలను, అభివృద్ధి పనులను ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాజీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వైఎస్ జగన్మోహన్ రెడ్డి సానుకూలంగా స్పందించారని, నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల పక్షాన పోరాడటానికి తన వంతు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు

# పోలీసులకు చిక్కిన 11మంది పేకాటరాయుళ్లు

**విజయనగరం, జూన్ 2 (మనసులో మాట) :**



విజయనగరం జిల్లా గజపతినగరం మండలం మరుపల్లి గ్రామ శివార్లలోని మామిడి తోటలో పేకాట ఆడుతున్న వారిపై స్పెషల్ బ్రాంచ్, టాస్క్ ఫోర్స్ పోలీసులు రైడ్ చేసి, 11మందిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి బెట్టింగులకు వినియోగిస్తున్న రూ.1,73,830/ నగదు, 9 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ తెలిపారు. తమకు వచ్చిన ఖచ్చితమైన సమాచారం మేరకు గజపతినగరం మండలం మరుపల్లి గ్రామ శివార్లలోని మామిడితోటలో పేకాట ఆడుతున్న వారిపై స్పెషల్ బ్రాంచ్ టాస్క్ ఫోర్స్ పోలీసులు రైడ్ చేశారని పేర్కొన్నారు. పేకాట రాయుళ్లను తదుపరి చర్యలు నిమిత్తం గజపతినగరం పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు. జిల్లాలో పేకాట, కోడిపందాలు, గొర్రి పందాలు, బెట్టింగులు వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే దాడులు తప్పవని, అటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారిపైనా, పాల్గొన్న వారిపైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.